ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 21, సెప్టెంబర్ 2025 16 పేజీలు



ఇసుక అక్రమ రవాణా

## నియంత్రణకు కఠిన చర్యలు..

రాష్ట్ర, జిల్లా సరిహద్దుల్లో 15 చెక్ పోస్టుల ఏర్పాటు...
నిరంతర పర్యవేక్ష .పోలీస్ కమిషనర్ సునీల్ దత్..

2లో




# నేటి నుండి పూల పండుగ

## తెలంగాణలో బతుకమ్మ పండుగకు అధిక ప్రాధాన్యత

**ఎంగిలి పువ్వుతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగింపు**
**తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ**
**పండుగ వెనుక ఎన్నో కథలు**
**పోటీలు పడి బతుకమ్మలు పేర్చనున్న మహిళలు**
**తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పాత్ర విశిష్టమైనది**
**బతుకమ్మ చీరల పంపిణీకి ప్రభుత్వం నిర్ణయం**

2లో

ఖమ్మంకల్చరల్,సెప్టెంబర్20 ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. తొమ్మిది రోజులపాటు రోజుకు ఒక పేరుతో బతుకమ్మ పండుగ నిర్వహిస్తారు. నేటి నుంచి గ్రామాల్లో పూల పండుగ సందడి ప్రారంభం కానుంది. మహిళలు పూల పండుగ నిర్వహణకు సిద్ధమవుతున్నారు. ఎంగిలిపూవుతో ప్రారంభమయ్యే ఈ పండుగ సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. గ్రామాలు, పట్టణాలలో ప్రధాన వీధుల్లో బతుకమ్మలను ఆడనున్నందున ఏర్పాట్లు చేస్తున్నారు. లైట్లను ఏర్పాటు చేయడంతో పాటు బతుకమ్మలు ఆడే ప్రాంతాన్ని శుభ్రం చేశారు . ఈసారి పూలకు అంతగా ఇబ్బంది లేదు. వర్షాలు అధికంగా కురవడంతో పూలు దొరుకుతున్నాయి. తంగేడు పూతకు కూడా ఇబ్బంది లేదు. ఈ క్రమంలో మహిళలంతా బతుకమ్మలు పేర్చేందుకు కావలసిన పూలను తెచ్చుకొని సిద్ధంగా ఉంచుకున్నారు. నేడు నిలువెత్తు బతుకమ్మలను పేర్చి ఆడేందుకు సిద్ధమయ్యారు. రాష్ట్రంలో భాద్రపద మాసంలో అమావాస్య నుండి తొమ్మిది రోజులు పండుగ జరుపుకుంటారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డ తర్వాత పండుగకు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది. ఈ పండుగ వెనుక ఎన్నో పురాణాలు ఉన్నాయి.



## అట్రాసిటీ కేసుల్లో బాధితులకు త్వరితగతిన న్యాయం చెయ్యాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

16లో

కొత్తగూడెం,ప్రభాతవార్త : ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ స్పష్టం చేశారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్టతో కలిసి జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.

అక్రమ ఇసుక మట్టి రవాణా

## నియంత్రణకు చర్యలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి - ఇసుక వనరులు, ఇతర గనుల వివరాల సర్వే రిపోర్టులు తయారు చేసి అందించాలి - డిఎస్ఆర్ కమిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

16లో



ఖమ్మం, సెప్టెంబర్20 ప్రభాతవార్త : అక్రమ ఇసుక, మట్టి రవాణా నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్, తన క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డి.ఎఫ్.ఓ. సిద్దార్థ్ విక్రమ్ సింగ్, సంబంధిత అధికారులతో కలిసి డి.ఎస్.ఆర్. కమిటీ సమావేశం నిర్వహించి సమీక్షించారు.



16లో

## మహిళలు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ తీసుకోవడం సంతోషదాయకం

- ఐటీడీఏ పీవో బి. రాహుల్

# నేటి నుండి పూల పండుగ

**ఖమ్మంకల్చరల్, సెప్టెంబర్20 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. తొమ్మిది రోజులపాటు రోజుకు ఒక పేరుతో బతుకమ్మ పండుగ నిర్వహిస్తారు. నేటి నుంచి గ్రామాల్లో పూల పండుగ సందడి ప్రారంభం కానుంది. మహిళలు పూల పండుగ నిర్వహణకు సిద్ధమవుతున్నారు. ఎంగిలిపూవుతో ప్రారంభమయ్యే ఈ పండుగ సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. గ్రామాలు, పట్టణాలలో ప్రధాన వీధుల్లో బతుకమ్మలను ఆడనున్నందున ఏర్పాట్లు చేస్తున్నారు. లైట్లను ఏర్పాటు చేయడంతో పాటు బతుకమ్మలు ఆడే ప్రాంతాన్ని శుభ్రం చేశారు . వివిధ దేవాలయాలలో కూడా బతుకమ్మ పండుగ ఆడతారు. దీంతో ఆలయ కమిటీ సభ్యులు కూడా మహిళలకు ఇబ్బంది కలగకుండా తగిన సౌకర్యాలను కల్పిస్తున్నారు. ఈసారి పూలకు అంతగా ఇబ్బంది లేదు. వర్షాలు అధికంగా కురవడంతో పూలు దొరుకుతున్నాయి. తంగేడు పూతకు కూడా ఇబ్బంది లేదు. ఈ క్రమంలో మహిళలంతా బతుకమ్మలు పేర్చేందుకు కావలసిన పూలను తెచ్చుకొని సిద్ధంగా ఉంచుకున్నారు. నేడు నిలువెత్తు బతుకమ్మలను పేర్చి ఆడేందుకు సిద్ధమయ్యారు. రాష్ట్రంలో భాద్రపద మాసంలో అమావాస్య నుండి తొమ్మిది రోజులు పండుగ జరుపుకుంటారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డ తర్వాత పండుగకు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ. తెలంగాణ ఆస్తిత్వం బతుకమ్మలోనే ఉంది. ఈ పండుగ వెనుక ఎన్నో పురాణాలు ఉన్నాయి.

తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబించే బతుకమ్మ వేడుకలు ఆదివారం నుండి ఘనంగా జరుపుకునేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మహిళలు సన్నహాలు చేస్తున్నారు. ప్రకృతిని పరవసింపజేసే పూలను కొలిచే సాంప్రదాయం ప్రపంచ ంలో మరెక్కడ లేకుండా తెలంగాణలో రంగురంగుల పూలతో బతుకమ్మలను ఆరాధించడం అనవాయితీ. బతుకమ్మ వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు మహిళలు సంసిద్ధమయ్యారు.. తెలంగాణ జాగృతి పేరుతో ఊరువాడ, వీధి వీధుల్లో బతుకమ్మ ఆట పాటలతో మారుమ్రోగించనున్నారు. బతికించే అమ్మ.. బతుకునిచ్చే అమ్మ.. బతుకమ్మ. తెలంగాణ పడతులకు ఆరాధ్య దైవం బతుకమ్మ. పూల పండుగ బతుకమ్మ. అంతేకాదు ఆట పాట కోలాటాల పండుగ. అన్నిటికి మించి ఆడపిల్లల ఆటవిడుపు పండుగ. ఏడాది పొడవునా అత్తవారింట గడిపే ఆడపిల్లలను తప్పనిసరిగా పుట్టింటికి తీసుకొచ్చే పండుగ. ఊరు ఊరంతా ఒకేచోట కలుసుకుని సంబరంగా జరుపుకునే పండుగ. ప్రకృతి ఒడిలో విరివిగా పూసే తంగేడు, కట్ల, గన్నేరు, తామర, బీర సీతమ్మ జడకుచ్చులు, అడవి చామంతి, గోరింట, గుమ్మడి, కలువ.. వంటి పూలతో బతుకమ్మను తీర్చిదిద్దుతారు. బతుకమ్మ పుట్టుపూర్వోత్తరాలను తెలిపే అంశాలు బతుకమ్మ పాటలుగా తెలంగాణ మహిళల నోళ్లలో నడయాడుతూనే ఉన్నాయి. ఈ పాటలు, గాథలు బతుకమ్మను పార్వతి దేవిగా, లక్ష్మిదేవి అంశగా, పేరంటాలుగా, సాహస వనితగా ప్రకృతి ప్రతిరూపంగా, శ్రీ చక్ర శోభితగా ఈ గీతాలు అభివర్ణిస్తాయి, ఆరాధిస్తాయి.

### బతికించే అమ్మ బతుకమ్మ...

బతికించే అమ్మ కాబట్టి బతుకమ్మ అయిందని లేదా బ్రతికిన అమ్మ బతుకమ్మ అయ్యిందాని ఇతిహాసిక కథనం ."బతుకమ్మ " తెలంగాణ వ్యవహారికంలో బతుకమ్మగా మారింది. గౌరిదేవి మహిషాసురున్ని వధించి, అలసిపోయి ఆశ్వయుజ మాస శుద్ద పాడ్యమి నాడు స్పృహ కోల్పోతుంది. జనులు ఆమెను ప్రార్థిస్తూ పాటల రూపంలో వేడుకుంటారు. ఆమె స్పృహ కోల్పైన 9రోజులు ఆమెను స్మరిస్తూ పండగ చేసుకోవటమే ఈ బతుకమ్మ అంతరార్ధమని భక్తులు విశ్వాసం.

### బతుకమ్మ పాటలు భక్తి పారవశ్యం...

ఈ బతుకమ్మ పాటలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. స్త్రీల అంతరంగంలో కదలాడే ఎన్నో భావాలకు ఈ పాటలు ప్రతీకలు. ఈ గీతాల్లో ఎన్నో ఆధ్యాత్మిక, సామాజిక, చారిత్రక, ధార్మిక అంశాలు దాగిఉన్నాయి. ముఖ్యంగా భక్తి పూర్వక భావనలకు, దేవత రూపాల ఆరాధనకు బతుకమ్మ పాటలు నిదర్శనలు. నేటికి లేకలేక పుట్టిన సంతానానికి గాని ఎక్కువ మంది పుట్టి చనిపోయి ఆ తర్వాత పుట్టే బిడ్డకు గాని చల్లగా బ్రతకాలని బతుకమ్మ అని పేరు పెట్టుకుంటారు.

### ఎంగిలిపూవు బతుకమ్మ ..

ఆశ్వయుజ పాడ్యమికి ముందు వచ్చేది పితృ అమావాస్య. ఆ రోజును 'పెత్రమావాస్య'గా ఆనాడు పేర్చే బతుకమ్మను ఎంగిలిపూవు బతుకమ్మగా పిలుస్తారు. ఏ పండగైనా చేయడానికి ముందు పెద్దలను తలచుకోవడం మన సంప్రదాయం. అందుకే పితృ అమావాస్య రోజున పెద్దలను తలుచుకుంటూ మంచి బతుకునివ్వమని వేడుకోవడంగా కూడా కొన్ని ప్రాంతాల్లో కథలుగా చెబుతారు. సాధారణంగా పండగల, వ్రతాలు, నోములలో శుచిశుభ్రతతో వంట చేసి, పూజానంతరం నైవేధ్యాన్ని దేవుడికి సమర్పించిన తర్వాత భోజనం చేస్తుంటారు. కాని పెత్రమావాస్య రోజు మాత్రం వంట వార్పు.

*తెలంగాణలో బతుకమ్మ పండుగకు అధిక ప్రాధాన్యత*
*ఎంగిలి పువ్వుతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగింపు*
*తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ*
*పండుగ వెనుక ఎన్నో కథలు*
*పోటీలు పడి బతుకమ్మలు పేర్చునున్న మహిళలు*
*తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పాత్ర విశిష్టమైనది*
*బతుకమ్మ చీరల పంపిణీకి ప్రభుత్వం నిర్ణయం*

పూజ, భోజనానంతరం నిమ్మళంగా బతుకమ్మను పేరుస్తారు. గౌరమ్మను చేసి పూజిస్తారు. ఎంగిలిపడ్డాక బతుకమ్మను పూజిస్తారు. కాబట్టి ఈ రోజు పేర్చే బతుకమ్మను 'ఎంగిలిపూవు బతుకమ్మ' అంటారు. దీనిని పెద్దదిగా పేరుస్తారు. ఆ తర్వాత తొమ్మిది రోజులు బతుకమ్మను సాధారణంగా పేరుస్తారు. ఆరవరోజు మాత్రం అరిష్టంగా భావించి ఆడడం మానివేస్తారు. బతుకమ్మను పేర్చి ఆడడంతో పాటు ఆట అనంతరం స్త్రీలు రకరకాల వాయినాలను ఇచ్చిపుచ్చుకుంటారు.

### పెద్దబతుకమ్మ.. సద్దుల బతుకమ్మ..

తొమ్మిదోరోజు బతుకమ్మను సద్దుల బతుకమ్మ అంటారు. పండుగ సంబరం ఈ రోజు ఎక్కువగా ఉంటుంది. దసరా పండుగ ముందురోజు కావడం వల్ల సెలవులకు పండగకు చేరే కొడుకులు, కోడళ్ల, కూతుళ్ల, అల్లుళ్ల, మనుమలు, మనుమరాళ్ల, అందరితో ఇండ్లు సందడిగా ఉంటాయి. ఈ రోజు ఎక్కువ పూలను సేకరించి పెద్ద బతుకమ్మను పేరుస్తారు. మడి కట్టుకొని వంటలు చేస్తారు. వేరుశెనగ, నువ్వులు, కొబ్బరి, పుట్నాలతో పొడులు చేసి అన్నంతో సద్దులు కలుపుతారు. కొన్ని ప్రాంతాలలో బియ్యపు పిండి లేదా సజ్జపిండితో రొట్టెలు చేసి, బెల్లం లేదా పంచదారను వేడిగా ఉన్నప్పుడే రొట్టెలతో కలిపి దంచి ముద్దలు కడతారు. వాటిని 'మలిద' లు అంటారు. మలిద ముద్దలు, పులిహోర, పెరుగుసద్ది, పొడుల సద్దులతో కలిపి మొత్తం ఐదు లేక తొమ్మిది రకాల సద్దులు గౌరమ్మకు నైవేద్యం పెడతారు. అందుకే నవమినాటి బతుకమ్మను సద్దుల బతుకమ్మ అంటారు.

### బతుకమ్మను పేర్చే విధానం

ముత్యాలపూవు (సోంపూవు), గునుగుపూలను కట్టలుగా కట్టి వాటికి రంగులు అద్దుతారు. ఎర్ర తంగేడు, పచ్చ తంగేడులను సరిగా మడత వేసి పెడతారు. కట్ల, బంతి, చామంతి, మందార, జిల్లేడు, సీత జడకుచ్చులు, గోరింట పూలను తెస్తారు. బతుకమ్మను పేర్చడంలో తంగేడుకే ప్రథమస్థాన ం. ముందుగా ఇత్తడి పళ్ళెంలో గాని, వెదురు సిబ్బిలో గాని గుమ్మడి ఆకులు పరుస్తారు. బతుకమ్మ మధ్య భాగాన నింపడానికి తంగేడు ఆకు, పూల రెక్కలను చిలుకేసి చెట్టు ఆకులను సిద్ధం చేసుకుంటారు. పళ్లెంలో పరచిన గుమ్మడి ఆకుల మధ్య పూల రెక్కలు విడదీసి పరుస్తారు. పళ్లెం లోపలి అంచువెంట తంగేడు పూల వరసను ఆ పైన గునుగు, ఆ పైన సోంపూవు, మళ్లీ ఆ పైన తంగేడు, ఆ పైన బంతి.. ఇలా రంగు రంగు పూలను ఒకదానిపై మరొకదాన్ని వరుసగా పేరుస్తూ, మధ్యలో ఏర్పడిన ఖాళీ ప్రదేశాన్ని ఆకులతో నింపుతారు. వరుసల్లో రకరకాల రంగు పూలను పేర్చుతూ, బతుకమ్మను త్రికోణాకారంలో ఉన్న పూల గోపురం మాదిరిగా తయారుచేస్తారు. బతుకమ్మ శిఖర భాగంలో తంగేడు పూలు పరచి, ఆ పైన గుమ్మడి పువ్వును అందులో పసుపు గౌరమ్మను ఉంచుతారు. వత్తిపత్తిని (పత్తిని పొడవుగా చేసి, మధ్య మధ్య కుంకుమ అద్దుతారు) బతుకమ్మకు నాలుగు వైపులా అలంకరిస్తారు. బతుకమ్మను జంటగా పేర్చడం ఆచారం. వాటిల్లో పెద్దది తల్లి బతుకమ్మ. చిన్నది పిల్ల బతుకమ్మ. ఇలా పేర్చడంలో తల్లి పక్కనే పిల్ల ఉంటుందని, ఉండాలని కోరుకునే స్త్రీ హృదయానికి ఇది ప్రతీకగా నిలుస్తుంది. బతుకమ్మ ఆట, పాటల తర్వాత పడతులు పసుపు కుంకుమలు, వాయినాలు ఇచ్చిపుచ్చుకుంటారు. సల్లంగ సూడమ్మ బతుకమ్మ అంటూ.. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో బతుకమ్మ పండుగ జరుపుకుంటారు. అయితే జిల్లా జిల్లాకు పండుగ జరుపుకొనే విధానంలో కొంత వైవిధ్యం కనిపిస్తుంది. ఎంతో సంబరంగా ఆటపాటలతో జరుపుకున్న బతుకమ్మలను ఊరి చివర చెరువుల్లో, వాగుల్లో నిమజ్జనం చేస్తారు. పోయిరావమ్మా బతుకమ్మ.. మళ్లీ యేడుకు తిరిగి రావమ్మా! అంటూ పాటలు పాడి సాగనంపుతారు. తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకైనా బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా .బతుకమ్మ చీరల పంపిణీ కొనసాగుతుంది. జిల్లా వ్యాప్తంగా ఆడపడుచులు ఎంతో సంప్రదాయ పద్దంగా బతుకమ్మ సంబరాలను జరుపుకుంటారు. దసరా సెలవులు కావడంతో మహిళలు పుట్టింటి పిల్లపాపలతో తమ సొంత ఊరికి చేరుకోని సంబరాల్లో పాల్గొంటారు. తన స్నేహితురాళ్ళను కలసుకొని అప్యాయతలను పంచుకుంటారు. ఎట్టణ దేవాలయాలు ,ప్రత్యేక కూడలిలో, వాడ, వాడల్లో జరిగే బతుకమ్మ సంబరాలలో పలుపంచుకుంటు తమ దైన బాణీలో బతుకమ్మ పాటలను ఆలపించి ఆటపాలతో వేడుకల్లో భాగస్వాములవుతారు..



## ఇసుక అక్రమ రవాణా
# నియంత్రణకు కఠిన చర్యలు..

**రాష్ట్ర,జిల్లా సరిహద్దుల్లో 15 చెక్ పోస్టుల ఏర్పాటు...**

**నిరంతర పర్యవేక్ష .పోలీస్ కమిషనర్ సునీల్ దత్..**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.**

ఆంధ్రప్రదేశ్ నుండి ఇసుక అక్రమ రవాణా నియంత్రించేందుకు జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నిబంధనలు విరుద్ధంగా జరిగే ఇసుక రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ద్వారా పోలీస్, మైనింగ్, తదితర శాఖల సమన్వయంతో నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని అధికారులకు ఆదేశించారు. చెక్ పోస్టులలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్ర నుంచి ఇసుక రవాణా చేసిన వాహనాలపై కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాపై స్థానిక పోలీసుల పెట్రోలింగ్ తో పాటు స్పెషల్ బ్రాంచ్ అధికారుల నిరంతరం నిఘాతో పూర్తిస్థాయిలో సమాచారం సేకరించాలని సూచించారు. జిల్లా, రాష్ట్ర సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన 15 చెక్ పోస్టులలో సిబ్బంది 3 షిఫ్టులలో 24 గంటలు పనిచేస్తాయని పోలీస్ కమిషనర్ వివరించారు.

## ఆడబిడ్డల ఆత్మగౌరవ అడ్డ...
# ఓరుగల్లు గడ్డ మీద...

### నేటి నుంచే (ఆదివారం) బతుకమ్మ సంబురాలు
### ఆరంభ వేడుకల్లో పాల్గొననున్న మంత్రులు
### జూపల్లి, కొండా సురేఖ, సీతక్క
### రాష్ట్ర మహిళలకు చిన్న బతుకమ్మ వేడుకల శుభాకాంక్షలు ః మంత్రి సురేఖ.

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త : ఆడబిడ్డల ఆత్మగౌరవ అడ్డ... ఓరుగల్లు గడ్డ మీద నేటి(ఆదివారం) నుంచి బతుకమ్మ సంబురాలు షురూ కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న బతుకమ్మ వేడుకలు వరంగల్ పట్టణంలోని వెయ్యి స్తంభాల గుడిలో ప్రారంభం అవనున్నాయి. అయితే, ఆరంభ వేడుకల్లో రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ శనివారం ఒక ప్రకటన విడుదల చేసి... రాష్ట్ర మహిళలకు చిన్న బతుకమ్మ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఈ ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. సకల జనులు, సబ్బండ వర్ణాలు కలిసి ఐక్యత స్ఫూ ర్తిని చాటేలా రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు రూపొందించదన్నారు. చారిత్రక ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, వారసత్వ కట్టడాలు, పర్యాటక ప్రాం తాల్లో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహి ంచేందుకు ప్రభుత్వం సన్నహాలు చేసిందని మంత్రి కొండా సురేఖ తెలిపా రు. ఇదే విషయమై ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో సన్నాహాక సమా వేశం ఏర్పాటు చేసి, అన్ని ఏర్పాటు చేసినట్టు వివరించారు. ప్రకృతి తో మమే కమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యాన్ని బతు కమ్మ పండుగ విశ్వవ్యాప్తంగా చాటుతుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

## రామప్పను సందర్శించిన విదేశీయులు

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని శనివారం విదేశీయులు సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమా శంకర్ లు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందచేశారు. ఆలయ చరిత్ర శిల్పకళ నైపుణ్యం, విశిష్టత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శిక్షణలో భాగంగా హైదరాబాద్ లోని మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతు న్న మీడియా ప్రతినిధులు, అధికారులు శిక్షణలో భాగంగా ఇరాక్, పాలస్తీనా, అర్మేనియా, తజికిస్తాన్, ఉజ్బెకిస్తాన్, శ్రీలంక, వియత్నాం, థాయిలాండ్, ఈజిప్ట్, దక్షి ణ సూడాన్, జిబౌటి, ఉగాండా, టాంజా నియా, కెన్యా, కోట్ డిఖిఐవోయిర్, గాంబియా, లైబీరియా, ఘనా, మొజాంబిక్, జాంబియా, నమీబియా, మారిషస్, క్యూబా, డొమినికన్ రిపబ్లిక్ మరియు సురినామ్ వంటి 25 దేశాల నుండి 30 మంది మీడియా ప్రతినిధులు, అధికారులు రామప్పను సందర్శించామని, ఇక్కడి వాతావరణం ఆహ్లాదకరంగా ఉందని, శిల్పకళా నైపుణ్యం అద్భుతంగా ఉందని, నీటిలో తేలియాడే ఇటుక అద్భుతమని అన్నారు. అనంతరం రామప్ప చెరువు ను సందర్శించి ప్రకృతి అందాలను తిలకించారు.

# ముగ్గురు దొంగలు అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు

### వివరాలు వెల్లడించిన : ఏసీపీ

### సిబ్బందిని అభినందించిన తిరుపతిరెడ్డి

ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త :

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు దొంగలను ఖమ్మం సిసిఎస్, ఖమ్మం రూరల్ రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎట్టకేలకు పట్టుకున్నారు. ఖమ్మం రూరల్ ఏసీపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరల సమూవేశలో ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి వివరాలు రూరల్ సీఐ ముష్కరాజ్, సీసీఎస్ ఎస్ఐ శ్రీనివాస్‌తో కలిసి వెల్లడించారు. ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం రఘునాథపాలెం మండలం రేగులచర్ల గ్రామానికి చెందిన జంగా వెంకన్న, అదే గ్రామానికి చెందిన వెల్లబోయిన లక్ష్మణరావు, కొత్తగూడెం జిల్లా ఎదురుగడ్డ ప్రాంతానికి చెందిన పల్లపు సంపత్తులు ఓ ముఠాగా ఏర్పడి గత కొంతకాలంగా వరుస



దొంగతనాలకు పాల్పడుతున్నారు. సిసిఎస్ సివిల్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ చేసి చాకచక్యంగా వీరిని అదుపులోకి తీసుకున్నట్లు ఏసీపీ తెలిపారు. వారిని విచారించగా ఖమ్మం రూరల్ మండలం కామంచికల్, గొల్లగూడెం, మద్దులపల్లి గ్రామాల్లో దొంగతనాలకు పాల్పడి బంగారు ఆభరణాలను చోరీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా నేలకొండపల్లి, కానాపురం, రఘునాథపాలెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సైతం పలు దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడించారు. నిందితుల వద్ద నుండి 190 గ్రాముల బంగారం సుమారు 20 లక్షల విలువ గల ఆభరణాలను రికవరీ చేసినట్లు చెప్పారు. వారిని జిల్లా కోర్టులో హాజరు పరచడం జరిగిందన్నారు. కేసును విజయవంతంగా చేధించిన ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ పోలీస్ కానిస్టేబుల్ శ్రీనివాస్, దశరథ, నాగేంద్రప్రసాద్, రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ పీసీ సంజీవ్ కుమార్, సిసిఎస్ కు చెందిన సీసీలు హరికృష్ణ, నరసింహారావు, సుధీర్, సంజీవ్, జానీ పాషా, మంగ్యలను ఏసీపీ అభినందించారు.

## నేరాలు-దారుణాలు



### అక్రమ మట్టి రవాణాపై కొరడా జూలిపించి ఎస్సై

బోనకల్, ప్రభాతవార్త:



లక్ష్మీ క్ష్మపురం శివార్లలో అక్రమంగా మట్టి రవాణా చేస్తున్నట్లు సమాచారం అందడంతో, మేము అక్కడికి వెళ్లి 3 టిప్పర్లను స్వాధీనం చేసుకున్నాము, రెండు టిప్పర్లు ఖాళీగా ఉన్నాయి, ఒక టిప్పర్‌లో మట్టి లోడ్ చేయబడింది. లోడ్ చేసిన టిప్పర్‌ను చర్య కోసం మైనింగ్ శాఖకు పంపాము. మరియు రెండు టిప్పర్లపై ఈచలాన్లు విధించాముమట్టి అక్రమ రవాన చేస్తే చర్యలు తీసుకోనబడును

### గని మట్టి మాఫియా...?
### అక్రమంగా మట్టి తరలిస్తున్న ఐదు లారీలను పట్టుకున్న మైనింగ్ అధికారులు..!

కొణిజర్ల సెప్టెంబర్ 20 ప్రభాత వార్త:





మండల పరిధిలో పలు గ్రామాల్లో ఏదేచ్ఛగా మట్టి మాఫియా కొనసాగిస్తూ అక్రమంగా మట్టి తరలిస్తూ జేబులు జేబు నింపుకుంటున్నారని పలువురు ప్రజలు విమర్శిస్తున్నారు. కాగా శనివారం మండల పరిధిలో తనికెళ్ళ గ్రామం సమీపంలోని గుట్టల నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారనే పక్కా సమాచారం మేరకు మైనింగ్ అధికారులు రంగ ప్రవేశం చేసి ఐదు టిప్పర్ లారీలను పట్టుకొని, సీజ్ చేసి స్థానిక కొణిజర్ల పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది. ఇట్టి మట్టి దందాకుమండలానికి చెందిన ఓ అధికార పార్టీ నాయకుడి అండదండలతో జెసిబిలు పెట్టి అక్రమంగా మట్టితోలకాలు కొనసాగిస్తున్నట్లు అనుమానం.. కాగా ఈ మట్టినిఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి తోలుతున్నామనే పేరుతో ప్రైవేటు ప్లాట్లకు తోలుతూ లక్షలాది రూపాయలు గడిస్తూ జేబులు నింపుకుంటున్నారనేది ప్రజల విమర్శ . ఇలా యదేచ్ఛగాఅక్రమ మట్టితోలకాలతో ప్రకృతి ప్రసాదించిన గుట్టలు కనుమరుగవుతున్నాయని, మునుముందు కొనసాగితే పర్యావరణ పరిరక్షణకు విఘాతం కల్పించడమేనని తెలిపి, ఇందులో ఎవరెవరు పాత్ర ఉందనే వారి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు.

### ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు
### పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి

కూసుమంచి, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త) :

బతుకమ్మ పండుగ ఎంగిలి పూల బతుకమ్మతో నేటినుంచి ప్రారంభమవుతున్న సందర్భంగా పాలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్నఆడబిడ్డలకు హృదయపూర్వక బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ..మహిళలు ఎంతో ఇష్టంతో పూలను పేర్చి గౌరమ్మను తీర్చి కోరిన కోరికలు ఫలించాలనే నమ్మకంతో ఈ పండుగను ఎంతో పవిత్రంగా భావించి



జరుపుకుంటారని పేర్కొన్నారు. పువ్వులను పూజించే ఈ పండుగ తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమని తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలు స్తుందన్నారు. బతుకమ్మలను పేర్చేందుకు ఎక్కువగా తంగేడుపూలను ఉప యోగిస్తారని, అందుకు గాను తంగేడు పువ్వును రాష్ట్ర పువ్వుగా ప్రకటించి, ఈ బతుకమ్మ ప్రాధాన్యతను, తెలంగాణ ఆచార వ్యవహారాలను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. అటువంటి తెలంగాణకు ప్రత్యేకమైన బతుకమ్మ పండుగను మన ఆడబిడ్డలు ఎంతో ఆనందోత్స వాల నడుమ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు.

### తల్లాడలో బతకమ్మ వేడుకలు



తల్లాడ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

మండల పరిధిలోని బిల్లుపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం నిర్వహించిన బతకమ్మ వేడుకలను డాక్టర్ మట్టా దయానంద్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో కలిసి బతకమ్మలను ఆడారు. ఈ సందర్భంగా దసరా పండుగ విశిష్టతను వివరించిన అనంతరం పాఠశాల విద్యార్థినులు, ఉపాధ్యాయులు కలిసి కార్యక్రమంలో ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కరుణ, నాయకులు జక్కంపూడి కిషోర్, సామినేని రామప్పారావు, డాక్టర్ రామకృష్ణ, రాందాస్, పులబాల శ్రీను, నాగుల్‌మీరా, జక్కంపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థినికి సైకిల్ బహుకరణ

దమ్మపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:

నాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న దారావత్ కృష్ణ తన కుమారుడు రుత్విక్ పుట్టినరోజు సందర్భంగా ఓ విద్యార్థినికి సైకిల్ బహుకరించారు. పాఠశాలకు ప్రతీరోజు సుమారు 5 కిలోమీటర్ల దూరంలో గల మర్రిగూడెం గ్రామం నుండి నడచి వచ్చి చదువుకుంటున్న నల్లగళ్ళ జానకి అనే 7వ తరగతి విద్యార్థినికి శనివారం సైకిల్ అందజేశారు. తన కుమార్తె చదువు ఆటంకం లేకుండా కొనసాగే విధంగా సైకిల్ బహుకరించినందుకు విద్యార్థిని తలి దండ్రు లు ఉపాధ్యాయుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పి జగపతి, ఉపాధ్యాయులు సిహెచ్ శివాజి, సిహెచ్ అప్పారావు, టి నాగేశ్వరరావు, కె అప్పారావు, జ్యోతి, మోహినీకుమారి, సు జాత, ఫిజికల్ డైరెక్టర్ ఎ కృష్ణ, ప్రభాకరరావు, కృష్ణ, మల్లేష్ పాల్గొన్నారు.

### దుర్గంగొల్లగూడెంలో బతుకమ్మ సంబరాలు



దమ్మపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

మండల పరిధిలోని దుర్గంగొల్లగూడెం ఆశ్రమ గిరిజన గురుకుల పాఠశాలలో శనివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం సిహెచ్ చంద్రకళ బతుకమ్మ వేడుకలను ప్రారంభించగా విద్యార్థులు బతుకమ్మలను తయారు చేసుకొని తీసుకువచ్చి అలంకరంచి పల్లె పదాలతో పాటలు పాడుతూ పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చారు. హెచ్ఎం విద్యార్థులను, సిబ్బందిని ఉత్సాహపూరితంగా ప్రోత్సహిస్తూ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ సాంస్కృతికి, సాంప్రదాయాలకు నిదర్శనంగా నిలిచే బతుకమ్మ పండుగను సెలవు రోజుల్లో చక్కగా జరుపుకొని మన సాంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

### దయానంద్ పరామర్శలు



తల్లాడ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

ఇటీవల కుర్నవల్లిలో మృతిచెందిన మాజీ సొసైటీ చైర్మన్ శీలం రాఘవరెడ్డి కుటుంబ సభ్యులను నరసారావుపేటలో మృతిచెందిన పిన్ని శ్రీను కుటుంబ సభ్యులను జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పరామర్శించారు. రాఘవరెడ్డి గత అసెంబ్లి ఎన్నికలలో తనతో పనిచేశారని గుర్తు చేశారు. రాఘవరెడ్డి ముక్కు సూటిగా వ్యవహరించే వారని అన్నారు. ఈ సందర్భంగా ఆమె సతీమణి, కుమార్తెను దయానంద్ ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని పార్టీ అండగా ఉంటుందని అన్నారు. అలాగే నరసరావుపేటలో పిన్ని శ్రీనును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాపా సుధాకర్, సొసైటీ చైర్మన్లు దిరిశాల నరసింహారావు, జక్కంపూడి కిషోర్, తూము వీరభద్రరావు, రాయల రాము, కొమ్మినేని ప్రభాకరరావు, పోతురాజు కోటయ్య, గోవిందు శ్రీనివాసరావు, అన్నెం వెంకటేశ్వరరెడ్డి, తుమ్మలపల్లి రమేష్, బండి దాసు, రామారావు, కటికి కిరణ్ తదితరులున్నారు.

### ఫించన్లు పెంచాలని పంచాయితీ కార్యదర్శుల ముట్టడి



తల్లాడ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

వికలాంగులకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన విధంగా పింఛన్లు పెంచి పంపిణీ చేయాలని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ పిలుపులో భాగంగా మండల వ్యాప్తంగా పంచాయితీ కార్యదర్శులకు వినతిపత్రాలు సమర్పించారు. ప్రభుత్వం వికలాంగుల పట్ల ఏ మాత్రం చిత్త శుద్ధి ఉన్న ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో ప్రభుత్వ కార్యాలయాలను దిగ్భందం చేస్తామని హెచ్చరించారు. తెలగారంలో ఏపూరి వెంకటేశ్వరరావు, వెంగన్నపేటలో దారెల్లి వెంకటేశ్వరరావు, పినపాకలో మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో, రామానుజవరంలో ఎన్నం సీతమ్మ ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శులకు వినతిపత్రాలు సమర్పించారు.

# ఈవోకి చేయూత పింఛన్దారుల పెన్షన్ పెంపుకై వినతి

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :



పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు భద్రాచలం మండలం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొక్కా వినేష్, ఎమ్మార్పీఎస్ మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు గుండె సుహాసిని నాయకుల ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. తొలుత గ్రామపంచాయతీ భద్రాచలం ఈఓకు మెమోరాండం అందించారు. ఈవో స్పందించి ఉన్నత అధికారుల దృష్టికి ఈ సమస్యలు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అనంతరం మహా ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ భద్రాచలం మండల అధ్యక్షుడు బొక్కా వినేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన చేయూత పింఛన్ పెంపు హామీని నీళ్ల మీద రాతల చేశారని ఎద్దేవా చేశారు. పింఛన్దారుల పెంపును ఆదమరిచారని ఎన్నికలకు ముందు చేయూత పింఛన్దారుల పెన్షన్ను పెంచుతానన్న పింఛన్ పెంపును అటకెక్కించడం మర్యాద కాదని, తెలంగాణ రాష్ట్రంలో చేయూత పింఛిందారుల జీవన విధానం అరణ్య రోదనగా మారిందని ఆయన ఆవేదన చెందారు. పెరిగిన ధరలకు అనుగుణంగా పింఛన్ పెంచుకుంటే పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ దశల వారి ఉద్యమాలతో తెలంగాణ రాష్ట్రం అతలాకుతలం అవటం ఖాయమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేల కూల్చగా తప్పదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. భద్రాచలం గ్రామపంచాయతీ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో మంద నవీన, తిప్పనపల్లి సమత, సముద్రాల బుజ్జి, షేక్ బేగం ఆదిలక్ష్మి, చేయూత పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# లైనిజంలోకి కొత్త సభ్యులను ఆహ్వానించండి

**- లైన్స్ క్లబ్ గవర్నర్ మదన్మోహన్ రేపాల**

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :





లైన్స్ క్లబ్బుల ద్వారా ప్రజలకు సేవ చేయటానికి యువతను మహిళలను సభ్యులుగా చేయాలని లైన్స్ క్లబ్ గవర్నర్ మదన్ మోహన్ రేపాల కోరారు. భద్రాచలం హరిత హోటల్లో లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం, డిస్ట్రిక్ట్ 320ఈ ఆధ్వర్యంలో శనివారం సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్ మోహన్ రేపాల ముఖ్య అతిథిగా హాజరై సభ్యులకు మార్గదర్శక సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు సమాజ అభివృద్ధికి కృషి చేస్తాయని, ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ మరియు అన్ని రంగాలలో మరిన్ని సేవా ప్రాజెక్టులను చేపట్టాలని సూచించారు. క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ సమావేశంలో రాబోయే కార్యక్రమాలపై కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు కమల రాజశేఖర్, కార్యదర్శి సిద్ధారెడ్డి, కోశాధికారి రామారావు, యోగి సూర్యనారాయణ, కురిచేటి శ్రీనివాస్, సిద్దులు, పల్లింటి దేశప్ప, పరిమి సోమశేఖర్, చావా లక్ష్మి నారాయణ, హరిచంద్ర నాయక్, రామలింగేశ్వరరావు, గాదె మాధవరెడ్డి, వెంకటచారి, బివి రమణారెడ్డి, ఉమాశంకర్ నాయుడు, నరసింహాచారి, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులు అభివృద్ధి చెందడం సంతోషకరం

**- విశ్రాంత ఐఏఎస్ ఐ.వి.సుబ్బారావు**

భద్రాచలం ప్రభాతవార్త :



అత్యధిక శాతం గిరిజనులు నివసించే ఈ జిల్లాలో గిరిజనుల సాంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు పాటిస్తూ కలిసికట్టుగా ఉండి అభివృద్ధిదిశగా అడుగులు వేస్తూ అభివృద్ధి పథంలో నడుస్తున్న గిరిజనుల యొక్క అభివృద్ధి ఫలాలను పరిశీలించడానికి జిల్లాకు వచ్చి గ్రామాలను తిరిగి గిరిజనులకు కల్పిస్తున్న మౌలిక వసతుల గురించి వారి ద్వారానే అడిగి తెలుసుకున్నానని గిరిజనులు అభివృద్ధి చెందడం చాలా సంతోషంగా ఉందని విశ్రాంత ఐఏఎస్ ఐ వి సుబ్బారావు అన్నారు. శనివారం భద్రాచలం ఐ టి డి ఏ ద్వారా గిరిజనులకు అందిస్తున్న వివిధ స్వయం ఉపాధి పథకాలు సంక్షేమ పథకాల ఇన్వెస్టిగేషన్లో భాగంగా మరియు ట్రైబల్ మ్యూజియంను ఐటీడీఏ పీవో బి. రాహుల్ తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆదివాసి గ్రామీణ ప్రాంతాలలో గిరిజనులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందే విధంగా వారికి సూచనలు ఇచ్చి వారు ఆర్థికంగా నిలదొక్కుకునే గిరిజనులకు ఆదాయ మార్గాలకు సంబంధించిన అంశాలను పరిశీలించడం జరిగిందని, అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు నేటితరం యువతీ యువకులకు తెలిసే విధంగా మ్యూజియం రూపకల్పన చేసి పాత తరం వస్తువులు ఆభరణాలు మరియు వారి జీవన విధానాల పెయింటింగ్ చిత్రాలను కళ్లకు కట్టినట్లు అమర్చడం చాలా బాగుందని అందుకు ఐటీడీఏ పీవోను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. అలాగే గిరిజనుల జీవిత చరిత్ర మరియు మ్యూజియంలో పొందుపరిచిన ప్రతి కళాఖండాలను సందర్శకులకు తెలిసే విధంగా తెలుగులో బోర్డులు రాయించడం చాలా బాగుందని అన్నారు. అనంతరం ఐటీడీఏ ద్వారా మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన కుటుంబాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి వివిధ రకాల సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయంతో పాటు పై కోర్సులు చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ల్యాప్టాప్ లు అందిస్తున్నామని అన్నారు. అనంతరం విశ్రాంతి ఐఏఎస్ సుబ్బారావు దంపతులకు ట్రైబల్ మ్యూజియం సంబంధించిన కాఫీ బుక్ మరియు మెమొంటోను అందించి సత్కరించారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ కాంతారావు ఆదివాసి గిరిజన గ్రామాలలో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ మేనేజర్ ఆదినారాయణ, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి రాజు మరియు మ్యూజియం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే డా.తెల్లం



దుమ్ముగూడెం ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని బండిరేవు గ్రామంలో గాలి శీను, పెనుగొండ వెంకన్న, పిట్టా శ్రీను మాతృమూర్తి, ఇటీవలంలో మరణించగా విషయం తెలుసుకున్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సీతారాంపురం గ్రామంలో రెండు రోజుల క్రితం క్రాప వెంకటేశ్వరరావు తండ్రి క్రాప మోహన్ రావు అనారోగ్యంతో మరణించారు. మోహన్ రావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం భద్రాచలం ఆర్టీసీ డిపో డ్రైవర్ మోతుకూరి వెంకటాద్రి సతీమణి హైమావతి అనారోగ్యంతో మరణించగా, ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లంక శ్రీనివాసరావు(అబ్బులు), దుమ్ముగూడెం మండల మాజీ జడ్పిటిసి అన్నే సత్యనారాయణ మూర్తి( సత్యాలు), మాజీ సర్పంచ్ మట్టా శివాజీ, మండల కాంగ్రెస్ నాయకులు మోతుకూరి శ్రీకాంత్, ఎస్కే ఖాదర్ బాషా, కొండపల్లి నరేంద్ర, బర్ల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# మదర్ తెరిసా కాలేజ్ నందు ముందస్తు బతుకమ్మ వేడుకలు



భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :

స్థానిక మదర్ తెరిసా డిగ్రీ అండ్ పీజీ కాలేజ్, భద్రాచలం వారి ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా సిబ్బంది సహజమైన వివిధ రంగుల పుష్పాలను సేకరించి తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మను ఆకర్షణీయంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది బతుకమ్మ పాటలు పాడి డ్యాన్స్ చేసి ఎంతో సంతోషంగా కోలాహలంగా పండగ వాతావరణం లో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు, తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, డైరెక్టర్ వెంకటరమణ, అధ్యాపక బృందం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రముఖులకు ఘన సన్మానాలు

అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20 :

నెల్లిపాక బంజరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెదిరెడ్ల శ్రీనివాస్, శ్రీలత గార్ల సహకారంతో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో పాఠశాలలో సాంఘిక శాస్త్రం బోధిస్తున్న ఉపాధ్యాయులు శ్రీ మిట్టపల్లి ప్రసాదమూర్తి ఉద్యోగ పదవీ విరమణ సందర్భంగా అదేవిధంగా పాఠశాలలో భౌతిక శాస్త్రం బోధిస్తున్న అప్పాశంకర్ కి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చినసందర్భంగా వారిని, అదేవిధంగా పాఠశాల పూర్వ విద్యార్థి గొర్రె ముచ్చు ప్రవల్లిక భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏటిటి బ్రాంచ్ మొదటి సంవత్సరంలో స్టేట్ ర్యాంక్ సాధించిన సందర్భంగా వారిని గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో ఒకలక్ష్యంతో ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థానంలో ఉండాలని, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలలకు గ్రామమునకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పెదిరెడ్ల శ్రీనివాస్, శ్రీలత దంపతులు అమరపురి శివానంద, శారద దంపతులు, గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ అక్కిన అచ్యుత రామారావు, గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గొర్రె ముచ్చు వెంకట రమణ, గ్రామ పెద్దలు వీరమాచినేని రాజశేఖర్ షహమీర్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# కొల్లి ఫౌండేషన్ సేవలకు సత్కారం

## - సంస్థ చైర్మన్ కల్పనా చౌదరికి గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డు

## - హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు

కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త సెప్టెంబర్ 20:



కొల్లి ఫౌండేషన్ స్థాపించి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న సంస్థ వ్యవస్థాపక చైర్మన్ కల్పనా చౌదరిని మరో అవార్డు వరించింది. విద్యా,వైద్యం, మహిళా సాధికారత ధ్యేయంగా అనేక కార్యక్రమాలు చేస్తూ జిల్లా ప్రజల మన్ననలు పొందిన ఆ సంస్థ సేవలను గుర్తించి కల్పనా చౌదరిని ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టీపీసీ ఇండియా) సంస్థ చైర్మన్ చైతన్య జంగా గ్రేటర్ ఎక్స్ లెన్సీ అవార్డుహ2025 కు ఎంపిక చేశారు. శుక్రవారం హైదరాబాద్ బేగంపేట్ కంట్రీ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో ఎఫ్‌టీపీసీ ఇండియా సంస్థ చైర్మన్ చైతన్య జంగా తోపాటు సెక్రెటరీ వీఎస్ వర్మ, మీడియా చైర్మన్ కిరణ్ బేజాడీ, డైరెక్టర్ చంద్రశేఖర్ తదితరుల చేతుల మీదుగా



అందించారు. వివిధ రంగాలలో సేవ్నలదిస్తున్న వారిని ఎంపిక చేసి ఈ అవార్డు లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా కొల్లి ఫౌండేషన్ స్థాపించిన నాటి నుండి నేటి వరకు కల్పనా చౌదరి సామాజిక సేవలో నిమగ్నమై తన టీంతో నిరుపేదలకు, విద్యార్థులకు,అవసరమైన వారికి సహాయం అందిస్తూ సామాజిక సేవలో ముందుంటు అనేక మందికి సరైన దశ దిశలను నిర్దేశిస్తూ వారిని చైతన్య పరుచుటకు కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వారు అందించిన, అందిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు విశేష కృషిని గుర్తించి వారికి గ్రేటర్ ఎక్లలెన్సీ అవార్డు ఇవ్వడం పట్ల కొల్లి ఫౌండేషన్ సభ్యులు, జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బాలీవుడ్ సెలబ్రిటీలు సోనం నేహా దీక్షిత్, ముమైత్ ఖాన్, మాజీ హైకోర్టు న్యాయమూర్తి మాల్యాద్రి, అంతర్జాతీయ మిమిక్రీ రత్న రమేష్ సమక్షంలో తీసుకోవడం చాలా ఆనందంగా ఉంది అని చెప్పారు, సినీ డైరెక్టర్ వి సముద్ర, మరియు పలువురు సినీ కళాకారులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# సిపిఐ జాతీయ మహాసభలకు తొమ్మిది మంది ప్రతినిధులు

## - కేంద్ర పరిధిలోని జిల్లా సమస్యలను తీర్మానంగా ప్రవేశపెడతాం

## - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా



కొత్తగూడెం ప్రభాతవార్త, సెప్టెంబర్ 20:

ఈ నెల 21 నుంచి ఐదు రోజులపాటు పంజాబ్ రాష్ట్రంలోని చండీఘర్లో జరగనున్న సిపిఐ జాతీయ మహాసభలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి తొమ్మిది మందికి అవకాశం లభించించి. ఎంపికైన ప్రతినిధులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాధం, కల్లూరి వెంకటేశ్వర్ రావు, నరాటి ప్రసాద్, సారెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, ఎస్ డి సలీం, సలిగంటి శ్రీనివాస్, దేవరకొండ శంకర్ శనివారం చండీఘర్కు బయలుదేరివెళ్లారు, రాష్ట్ర పార్టీ కోటానుంచి కొత్తగూడెంకు చెందిన ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రతినిధిగా పాల్గొననున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ రాష్ట్రంలోని కోల్బెల్ట్ ప్రాంతాల్లో ప్రతిపాదనలో వున్న నూతన బొగ్గగనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అదేవిధంగా మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీపథకం, వన్ ఆఫ్ సెవెంటీ చట్టం అమలు, కార్మిక చట్టాల, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, గ్రామీణ ప్రాతంలో గిరిజన, గిరిజనేత పేదల భూ సమస్యలు, విమానాశ్రయం, జిల్లాలో కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు వంటి వాటిపై జిల్లా తరుపున తీర్మానం ప్రవేశపెడతామని తెలిపారు.

# జోరుగా ఐ.ఎల్.పి.ఏ సభ్యత్వ నమోదు..

కొత్తగూడెం లీగల్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20 :

ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కన్వీనర్ జనపరెడ్డి గోపి కృష్ణ అధ్యక్షతన క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం కొత్తగూడెం జిల్లా కోర్టు లో నిర్వహించారు. కొత్తగూడెం కోర్టు న్యాయవాదులు ఎర్ర శ్రీనివాసరావు, సాయి లహరీ తదితరులు సభ్యత్వం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అంబటి రమేష్, యెర్రాపాటి కృష్ణ, మారపాక రమేష్, మహమ్మద్ సాదిక్ పాషా, అంకుష్ పాష తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణి వాస్తవ లాభాలు ప్రకటించి 35 వాటా పంపిణీ చేయాలి

## - రాష్ట్ర ప్రభుత్వ జోక్యంతో లాభాల వాటా తగ్గిస్తే తీవ్రమైన పోరాటం తప్పదు

## - సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం

కొత్తగూడెం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20:

సింగరేణి కార్మికులు చెమటోడ్చి సంపాదించిన లాభాలను రాష్ట్ర ప్రభుత్వ జోక్యంతో ఉద్దేశపూర్వకంగా తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానం కార్మిక వర్గాలలో తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. లాభాల ప్రకటనలో అనవసర ఆలస్యం చేయడం కూడా ఈ కుట్రలకే సంకేతమని కార్మికులు అభిప్రాయపడుతున్నారు. గుర్తింపు సంఘం ఏఐటీయుసీ మరియు ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయుసీ చేతగానితనం వల్లనే కార్మికులు ఈ అన్యాయ పరిస్థితులను ఎదుర్కొంటున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి రూ.4,701 కోట్ల లాభం



సాధించినప్పటికీ, యాజమాన్యం కేవలం రూ.2,412 కోట్లను మాత్రమే చూపి, కార్మికులకు 33 లాభాల వాటాలో తీవ్రమైన అన్యాయం చేసింది. అంతేకాకుండా, సింగరేణి ఆడిట్ షీట్ విడుదల కావడంలో జరుగుతున్న ఆలస్యం అనేక అనుమానాలకు తావిస్తోంది. సింగరేణి వాస్తవ లాభాలను తక్షణమే ప్రకటించి, కార్మికులకు 35 లాభాల వాటాను న్యాయంగా కేటాయించాలని కోల్ మైన్స్ కార్మిక సంఘం డిమాండ్ చేస్తున్నది. బతుకమ్మ పండుగ ప్రారంభానికి ముందుగానే లాభాల ప్రకటన చేసి, దసరా పండుగ సందర్భంగా కార్మికులు తమ కుటుంబాలతో ఆనందంగా జరుపుకునేలా ప్రభుత్వం మరియు యాజమాన్యం తగిన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు. కార్మికుల లాభాల్లో ఎటువంటి అవకతవకలు జరిగినా, సింగరేణి మొత్తాన్ని స్థంభింపజేసి తీవ్ర పోరాటం ప్రారంభించక తప్పదని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) ఘాటుగా హెచ్చరిస్తోంది అని ఒక ప్రకటనలో వారు తెలిపారు.

# నెగోషియబుల్ ఇన్స్రుమెంట్స్ చట్టంపై అవగాహన సదస్సు

కొత్తగూడెం లీగల్ , ప్రభాతవార్త , సెప్టెంబర్ 20 :

జిల్లా కోర్టులో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ డిస్ట్రిక్ట్ కమిటీ నిర్వహించిన నెగోషియబుల్ ఇన్స్రు మెంట్స్ చట్టంపై అవగాహన కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరీ హాల్ లో శనివారం నిర్వహించడం జరిగినది. ఎన్ . ఐ. యాక్ట్ క్లాస్ కి బోధకుడిగా ఆల్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్, ఐలు మరియు బార్ కౌన్సిల్ మెంబర్, ఆంధ్ర ప్రదేశ్ నుంచి సుంకర రాజేంద్ర ప్రసాద్ వ్యవహరించారు. వారు తన బోధనలో మ్యాండేటరీ నోటీస్ యొక్క ప్రాముఖ్యత మరియు ముద్దాయి కేసు గెలవడానికి ఎంత కష్టతరమో ఎంత అధ్యయనం చేస్తే కేసు ని అంత గెలుపు వైపు తీసుకెళ్లే పరిజ్ఞానం మనకు వస్తుందని చాలా చక్కటి ఉన్నత న్యాయస్థానాల జడ్జిమెంట్స్ గురించి విహరించారు. ఇట్టి కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ప్రారంభించారు వారు మాట్లాడుతూ న్యాయవాదులు నిరంతరం అధ్యయనం చేయాలి అప్పుడే కేసు లు గెలవగలర ని సందేశం ఇచ్చారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు మరియు బార్ కౌన్సిల్ మెంబర్, కొల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఐలు కార్యక్రమాలు మరియు ఎన్ . ఐ. యాక్ట్ ప్రాముఖ్యతను చాలా చక్కగా వివరించారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ విచ్చేసి వారి సందేశాన్ని ఇచ్చారు. కార్యక్రమాన్ని కొత్తగూడెం జిల్లా కోర్ట్ ఐలు ప్రధాన కార్యదర్శి కే.పురుషోత్తం రావు స్వాగతం పలికారు. ఈ శిక్షణా తరగతులకు అతిథులుగా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కే.కిరణ్ కుమార్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కర్నాటి కవిత, ఫస్ట్ అడిషనల్ జ్యూడిషల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కే.సాయి శ్రీ , రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి. రవికుమార్ హాజరు అయ్యారు. అదే విధంగా కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు, ఇల్లందు, దమ్మపేట న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో అఖిల భారత న్యాయవాదుల సంఘం నేషనల్ కౌన్సిల్ సభ్యులు జే.శివరాం ప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ అధ్యక్షులు యమ్. వి. ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి పొనుగోటి కిషన్ రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు మందడపు శ్రీనివాస రావు, మీసాల వెంకటేశ్వర్లు రాష్ట్ర మహిళా వింగ్ సభ్యులు జి కే అన్నపూర్ణ, టి.సునంద, కొత్తగూడెం కోర్ట్ కమిటీ గౌరవ అధ్యక్షులు కే.పుల్లయ్య, అధ్యక్షులు ఆర్.రామారావు, ప్రధాన కార్యదర్శి కే.పురుషోత్తం రావు, ఉపాధ్యక్షులు పిట్టల రామారావు మరియు టి.సునంద, కోశాధికారి డి.రవికుమార్, సంయుక్త కార్యదర్శులు ఏ.రవికుమార్, ఉప్పు అరుణ్, ఇతర కమిటీ సభ్యులు పి.రవి, ఎస్.రామారావు, జే. మదన్ మోహన్, అరకాల కరుణాకర్, నంబూరి రామకృష్ణ, డి.రాజేందర్, కేవీ.అభిలాష్ మరియు సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరు అయి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఐలు కోర్టు కమిటీ ఉపాధ్యక్షులు తెల్లబోయిన రమేష్ పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు.



# దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లో ఉంది...

- ఎంజెపిటిబిసిడబ్ల్యుఆర్ ప్రిన్సిపాల్ బురాన్

- జాతీయతను అవలంబించుకుంటే... దేశం అభివృద్ధిపథంలో

- తల్లిదండ్రులు చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేత

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 20(ప్రభాతవార్త):





అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల(ఎంజెపిటిబిసిడబ్ల్యుఆర్ బాలురు)కళాశాల్లో. దసరా సెలవులు సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు,అధ్యాపకుల సమావేశం శనివారం జరిగింది. సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ ఎస్కే బురాన్ మాట్లాడుతూ గురుకుల సంస్థ విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను తల్లిదండ్రులకు తెలియజేశారు. విధ్యవిలువలతో...సామాజిక బాధ్యతతో... విద్యార్థులు జాతీయతను అవలంబించుకుంటే...దేశం అభివృద్దిపథంలో దూసుకుపోతుందని. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లో ఉందని. ప్రిన్సిపాల్ హితవుపలికారు. సమాజంలో వెలుగు చూస్తున్న చెడు పోకడలు,అకృత్యాలు,వికృత చేష్టలను విద్యార్థి దశలోనే అరికట్టడంలో తల్లిదండ్రులు బాధ్యతతో తమవంతు సహకారం అందించాలని బురాన్ కోరారు. సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు పలు విజ్ఞప్తులు తెలియజేశారు. అనంతరం విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు తల్లిదండ్రులు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ఏటీపీ శ్రీకాంత్, డిప్యూటీ వార్డెన్ మధు, పిడి రఘువరన్, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు ఉన్నారు.

# అనుమతులు లేకుండా పశువులను తరలిస్తున్న వాహనాలను పట్టుకుని కేసు నమోదు చేసిన పోలీసులు

చండ్రుగొండ ప్రభాతవార్త :





చండ్రుగొండ మండలం చండ్రుగొండ స్థానిక ఎస్సై శివరామకృష్ణ తన సిబ్బందితో శుక్రవారం రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అర్ధరాత్రి మూడు అశోక్ లేలాండ్ వాహనాలలో 14 పశువులను తరలిస్తుండగా ఎస్సై చాకచక్యంగా వాహనాలను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి శనివారం ఉదయాన్నే పాల్వంచ గో శాల కి తరలించారు ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు పత్రాలు లేకుండా అన్నపురెడ్డిపల్లి మండలం నుండి చండ్రుగొండ మీదుగా సూర్యాపేటకు తరలిస్తున్న ఏడుగురు వ్యక్తులు మరియు వారి సెల్ ఫోన్లను అదుపులోకి తీసుకొని వారితో పాటు మూడు వాహనాలపై శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివరామకృష్ణ తెలిపారు మండలములోనే ఎలాంటి అక్రమ రవాణాకు తావు లేకుండా ఇబ్బందితో పాటు ఎస్ఐ శివరామకృష్ణ సహా రాత్రులు పెట్రోలింగ్ చేస్తూ అక్రమార్కుల భరతం పట్టేందుకే స్వయంగా ఆయనే రంగంలోకి దిగినట్లు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు

# యువతలు, బాలికలల్లో రక్తహీనతకు అవగాహన కల్పించాలి

- అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సైదులు

జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20 :



గ్రామీణ ప్రాంతంలోని యువతులు, బాలికల్లో రక్తహీనత పట్ల పూర్తి అవగాహన కల్పించేందుకు సిబ్బంది కృషి చేయాలని అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ సైదులు సూచించారు. జూలూరుపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ఆర్బీఎస్కె వైద్యాధికారులు, సిబ్బందితో శనివారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తహీనతపై మహిళలు, యుక్తవయస్సు బాలికలకు అవగాహన లేకపోవటంతోనే అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రక్తహీనత తలెత్తకుండా ఐరన్ మందు బిళ్లలను అందించాలని మునగాకు, కరివేపాకు వంటి వాటితోపాటు ఐరన్ అధికంగా ఉండే పదార్థాలను తీసుకునే విధంగా వారిని చైతన్య పరచాలని అన్నారు. స్కూల్ హెల్త్ ప్రోగ్రాంను మరింత ముందుకు తీసుకువెళ్లాలని తెలిపారు. అనంతరం ఆయన ఆసుపత్రికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. మండల కేంద్రంలోని పలు ప్రవేట్ ఆసుపత్రులను ఆయన తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఆర్ఎంపీలు వైద్యం చేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో డిపీఎం శ్రీనివాస్, వైద్యాధికారి తేజశ్విని, సీహెచ్ఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి ప్రాంగణములో బతుకమ్మ సంబురాలు

లక్ష్మీదేవిపల్లి ప్రభాతవార్త:





స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాలల ప్రాంగణంలో ముందస్తుగా బతుకమ్మ సంబురాలకు నాంది పలికాయి. విద్యార్థిని విద్యార్థులు పలు రకాల పూలతో బతుకమ్మను అలంకరించి సంప్రదాయ దుస్తులతోపాటు తొమ్మిది అమ్మవారి అవతారాలు ప్రతిభింబించేలా వేషాధారణలతో పిల్లలు ఆకట్టుకున్నారు. భక్తి ప్రవక్తులతో పాటు బతుకమ్మ విశిష్టతను ఇనుమడింపజేసేలా ఆనందోత్సాహాలు వెల్లువిరిసాయి. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ.. మన సంస్కృతి, సాంప్రదాయాలు ప్రకృతిలో మమైకమై మానవ జీవన సాఫల్యానికి దిక్సూచిలని, ఆనందోత్సాహాలతో ఉత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి. సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య మరియు ఫాతిమా పాల్గొన్నారు.




# మెడిసన్ సీట్లు సాధించిన గుండ్లరేవు విద్యార్థినులు

జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20 :





మండల పరిధిలోని మారుమూల పల్లె గుండ్లరేవు గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థినులు ప్రతిష్టాత్మక నీట్ పరీక్షలో ప్రతిభను కనపరిచి మొదటి ప్రయత్నంలోనే ఎంబీబీఎస్ సీట్లు సాధించారు. మారుమూల ప్రాంతానికి చెందిన ఓ చిన్న గ్రామంలో పేద కుటుంబాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఒకేసారి వైద్య విద్యలో ప్రవేశం పొందడంతో గ్రామస్తుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గ్రామానికి చెందిన బాణాల పుల్లాచారి కుమార్తె ఉమాశ్రీ మహబూబాబాద్ వైద్య కళాశాల, అదే గ్రామానికి చెందిన బానోతు రవి కుమార్తె చైతన్య సాయి ఖమ్మంలోని మమత వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ చదివేందుకు ప్రవేశం పొందారు. మారుమూల గ్రామీణ ప్రాంతానికి చెందడంతోపాటు, పల్లె బడుల్లోనే ప్రాథమిక విద్యను పూర్తి చేసుకుని, కష్టపడి చదివి మంచి ర్యాంకులతో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ప్రవేశాన్ని పొందడం పట్ల గ్రామస్తులు విద్యార్థినులను అభినందిస్తున్నారు.

# జూలూరుపాడు జడ్పీహెచ్ఎస్, నరసాపురం వశిష్టలో బతుకమ్మ సంబరాలు

జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20:




మండల కేంద్రంలోని జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలతో కలిసి ఉపాధ్యాయ బృందం శనివారం బతుకమ్మ సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల సీనియర్ సహో ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావును ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ కలిసి ఘనంగా సన్మానించారు. సహోపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు తాను చదువుకున్న పాఠశాలకు వితరణగా బ్లూ టూత్ మైక్ సెట్ ను వితరణ చేశారు. ఇందుకు ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థులు పాఠశాల సహోపాధ్యాయులు శ్రీనివాసరావుకు ధన్యవాదాలు తెలిపారు. పడమందర్సాపురం గ్రామంలోని వశిష్ట విద్యా మందిరంలో కూడా విద్యార్థినులతో కలిసి ఉపాధ్యాయ బృందం బతుకమ్మ సంబరాల వేడుకలను సాంప్రదాయ రీతిన జరుపుకున్నారు.



# ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలి: టీఎస్ యుటిఎఫ్

బోనకల్, ప్రభాతవార్త:

ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు బోనకల్ మండల కేంద్రంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో జాప్యం తగదని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సత్వరమే సమస్యలు పరిష్కరించాలని అన్నారు. టేటు పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు పునఃసమీక్షించాలని కోరుతూ ఎస్టిఎఫ్ఐ తరఫున రిపిటిషన్ వేయనున్నట్లు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. కేంద్ర ప్రభుత్వం కూడా సుప్రీంకోర్టులో రిపిటిషన్ వేయాలని కోరారు. బీసీ వెల్ఫేర్ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల సమయసారణిని మార్చాలని రాష్ట్ర ప్రభుత్వానిడిమాండ్ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు టైమ్ స్కేల్



ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా డి ఏ లను విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులను సత్వరమే విడుదల చేయాలని, పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెల నెల ప్రమోషన్లను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో, మండల అధ్యక్షులు చిన రంగారావు, మండల ఉపాధ్యక్షులు పి. గోపాలరావు, మండల కార్యదర్శి పి. నరసింహారావు, ఉయ్యాల రామారావు, బి.నిర్మల, సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం మండల కమిటీ చేస్తున్న ఆరోపణలు నిరాధారం

## - మండల కాంగ్రెస్ కమిటీ

సెప్టెంబర్ 20 ప్రభాతవార్త ఎర్రుపాలెం:

ఎర్రుపాలెం మండలంలోని భీమవరం గ్రామానికి చెందిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై సిపిఎం పార్టీ వారు గత కొద్ది రోజులుగా చేస్తున్నటువంటి ఆరోపణలు పూర్తిగా అవాస్తవం అని కాంగ్రెస్ మండల కమిటీ నాయకులు తీవ్రంగా ఖండిచారు. శనివారం ఎర్రుపాలెం పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. భీమవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు యరమల పూర్ణచంద్రారెడ్డి పై పదేపదే తప్పుడు రాతలతో సోషల్ మీడియా, పార్టీ పత్రిక నవ తెలంగాణలో ప్రచురించటం అర్థరహితం అని గ్రామంలో కొన్ని లక్షల రూపాయల తన సొంత నిధులు వెచ్చించి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న సంగతి ఆ పార్టీ వారికి కూడా తెలిసిన విషయమే అన్నారు. కానీ ఓ వ్యక్తి గత విషయమైన భూమి వివాదంలో సర్వేనెంబర్ 190 కి చెందినటువంటి ఇద్దరు రైతులు క్రయం పొందిన 3 ఎకరాలు 26 సెంట్లు భూమికి గాను పట్టాదారు పాస్ పుస్తకం లో 3 ఎకరాలు 75 సెంట్లు భూమిని అక్రమంగా నమోదు చేసుకొన్నారని, అటువంటి వారి విషయంలో సిపిఎం పార్టీ నాయకులు తప్పుడు రికార్డు ప్రకారం మండల రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగి రికార్డు ప్రకారం తమకు భూమిని చూపించాలని అధికారులను పదేపదే గత రెండు సంవత్సరాలగా ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా అట్టి భూమికి సరిహద్దుగా ఉన్న ఎన్నెస్పి కి సంబంధించిన భూమిని, రైతులు రహదారిగా ఉపయోగించుకునే భూమిని విడగొట్టి రైతులకు కలపమని మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలు చేస్తూ, విడగొట్టమని సిపిఎం నాయకులు ఒత్తిడి చేస్తున్నారు. సదరు రైతులకు వాస్తవంగా ఆ సర్వే నెంబర్



లో రికార్డ్ ప్రకారం. అర్హత కలిగి ఉన్నట్లయితే కోర్ట్ కి వెళ్లి ఉత్తర్వులు తెచ్చుకొని న్యాయ బద్ధంగా హక్కు పొందవచ్చు కదా. అలా కాకుండా వారు క్రయం పొందిన భూమి కంటే అదనంగా తప్పుడు రికార్డుల ను సృష్టించి అధికారులపై, రాజకీయా నాయకులపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని అని అన్నారు. తప్పుడు రికార్డు నమోదు చేయించుకున్న వారిని సిపిఎం నాయకులు వెనకేసుకుని రావడం వారి విజ్ఞత కె వదిలేస్తున్నామన్నారు. తప్పుడు రికార్డు ను కాంగ్రెస్ పార్టీ నాయకులు పూర్ణచంద్రారెడ్డి, గ్రామస్తులు వ్యతిరేకిస్తున్నారు కాబట్టి అట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సిపిఎం పార్టీ వారు గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న రైతులను సిపిఎం పార్టీలో చేర్చుకొని పైన తెలిపిన విధంగా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా సోదర సిపిఎం పార్టీ వారు ఇటువంటి వాస్తవాలు లేనటువంటి ఆరోపణలు మానుకోవాలని గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని భీమవరం గ్రామ కాంగ్రెస్ నాయుకుడిపై సీపీఎం మండల కమిటీ ఆరోపణలు చేయటం తగదని మండల కాంగ్రెస్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ సమావేశంలో మధిర ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సే సేలం శ్రీనివాసరెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, నాయకులు అనుమొలు కృష్ణారావు, కంచర్ల వెంకట నరసయ్య, యన్నం పిచ్చిరెడ్డి, గుడేటి బాబురావు, దేవరకొండ శ్రీనివాసరావు, దేవరకొండ రాజీవ్ గాంధీ, జంగా రవీందర్ రెడ్డి, దేవరకొండ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన గ్లోబల్‌లో బతుకమ్మ సంబరాలు...

## - తెలంగాణ సంస్కృతి వైభవానికి ప్రతిక..

చింతకాని ప్రభాతవార్త సెప్టెంబర్ 20:

బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకకు నిదర్శనంగా నిలిచిందని పాఠశాల కరస్పాండెంట్ ఇనుకుల్ల దివాకర్ రెడ్డి తెలిపారు.. మండల పరిధిలోని నాగులవంచ శ్రీ గ్లోబల్ హై స్కూల్ లో బతుకమ్మ వేడుకలను ఘనంగా శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా దివాకర్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన పండుగనీ ముఖ్యంగా మహిళలు జరుపుకునే బతుకమ్మ అని ఆయన అన్నారు బతుకమ్మ అంటే బతుకు నిచ్చే అమ్మ ," అని అర్థం వస్తుందని విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు కుటుంబం ,మొత్తం సుఖసంతోషాలతో బ్రతకాలని ప్రార్థించటమని, ఆ పండుగను అశ్వయుజ శుద్ధ పద్మి నుండి తొమ్మిది రోజులపాటు జరుపుకుంటారని ,చివరి రోజు " సద్దుల బతుకమ్మ" అంటారని, బతుకమ్మ పండుగలో రంగురంగుల పూలతో, పెద్ద బొమ్మ లాంటి పూలదండలు తయారుచేసి వాటిని నది, చెరువు ,బావిలో




వదిలేస్తారని ఆయన పేర్కొన్నారు మహిళలు సాంప్రదాయ బట్టలు ధరించి బతుకమ్మ చుట్టూ చేరి పాటల పాడుతూ ఆటలాడుతూ ఈ పండుగలో తల్లి భూదేవిని, గౌరిదేవిని పూజిస్తారని ,కుటుంబంలో సుఖసంతోషాలు ,ఆరోగ్యం ,సంపద సంతానం, కోసం పూజ చేస్తారని వివరించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంట్ ఇనుకుల సుధాకర్ రెడ్డి ,వాహిని రెడ్డి, కవితా రెడ్డి, తిరుపతిరెడ్డి పాఠశాల ప్రిన్సిపాల్ తన్నీరు రామారావు ,వైస్ ప్రిన్సిపల్ చాపల మడుగు తిరుపతిరావు ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, లక్ష్మణరావు, సలీం ,వెంకట్రావు , పవన్ ,మురళి, త్రివేణి ,ఉమా , సుష్మ, సాహితీ, ప్రసన్న ,బేబీ ప్రవళిక, శిరీష , శ్రీలత విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ముదిగొండలో విద్యుత్ లైన్ల మార్పు

## - ప్రజల్లో సంతోషం

ముదిగొండ ప్రభాతవార్త, సెప్టెంబర్ 20:

మధిర నియోజకవర్గంలోని గ్రామాల్లో ఇండ్ల మీదుగా, కాలనీల మీదుగా, పాఠశాలల మీదుగా వెళ్తున్న విద్యుత్ లైన్లను మార్చి, కొత్తగా లైన్లను వేయడం పనులు వేగవంతం అవుతున్నాయి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఈ చర్యలు చేపడుతోంది. దీనిలో భాగంగా ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీల మీదుగా వెళ్తున్న 11 కేవీ విద్యుత్ లైన్‌ను మార్చి, ముదిగొండ-గోకినపల్లి రహదారి వెంట కొత్త లైన్ వేశారు. ఈ పనులను జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి, డివిజనల్ ఇంజనీర్ సిహెచ్. నాగేశ్వరరావు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ బి. రామకృష్ణారావు, ఏఈ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా ఇండ్లపైగా వెళ్తున్న తీగల వలన విద్యుత్ షాక్‌లు తగలడం, ప్రాణనష్టం జరిగిందని, ఇప్పుడు లైన్లు మార్చడంతో సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, విద్యుత్ శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.




# అక్రమంగా మట్టి తరలిస్తే కఠిన చర్యలు

## - తహసిల్దార్ ఉషా శారద

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:



ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ ను తరలిస్తే కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని తాసిల్దార్ యం. ఉషా శారద తెలిపారు. ఎర్రుపాలెం తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో మామూనూరు రెవిన్యూలో సర్వే నెంబర్ 343 లో 5.30 ఎకరాలు, రాజుపాలెం రెవిన్యూలో సర్వే నెంబర్ 102 లో 9.18 ఎకరాలు, తాటిగూడెం రెవిన్యూ లో సర్వే నెంబర్ 31 లో 2.20 ఎకరాలు, పెద్దగోపవరం రెవిన్యూ లో సర్వే నెంబర్ 123 లో 9.30 ఎకరాలు, 186 లో 5.10 ఎకరాలకు అనుమతులు ఉన్నాయన్నారు. అనుమతులు ఉన్న క్వారీల నుంచే గ్రావెల్ తోలకాలు జరపాలని లేనిపక్షంలో అక్రమంగా తోలకాలు జరిపే వారిపై చట్ట ప్రకారం చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలోఆర్ ఐ లు రవికుమార్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల పర్యవేక్షణలో యూరియా పంపిణీ

బోనకల్, ప్రభాతవార్త :

ప్రభుత్వం నుంచి సరైన సమయంలో యూరియా అందకపోవడంతో తీవ్ర కొరత ఏర్పడింది. దీంతో రైతులు యూరియా కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. శనివారం ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం రావినూతల సహకార సంఘానికి 323 బస్తాల యూరియా మాత్రమే సరఫరా అయింది. విషయం తెలుసుకున్న రావినూతల, ఆళ్లపాడు గ్రామాలకు చెందిన దాదాపు 400 మంది రైతులు యూరియా కోసం సహకార సంఘం వద్దకు చేరుకున్నారు. తమ పేర్లు ముందు అంటే తమ పేర్లు ముందు అని తోపులాట జరిగింది. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. రైతులకు యూరియా పంపిణీకి పోలీసుల సాయం తీసుకోవాల్సి వచ్చింది. స్థానిక ఎస్సై పొదిలి వెంకన్న, మండల వ్యవసాయాధికారి పసులూరి వినయ్ కుమార్ తమ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని రైతులకు నచ్చజెప్పారు.

## - ఆధార్ కార్డుల బదులు సాగు భూమి ఆధారంగా పంపిణీ చేయాలని రైతుల డిమాండ్

యూరియా పంపిణీని ఆధార్ కార్డుల ఆధారంగా కాకుండా, సాగు చేసిన భూమి విస్తీర్ణం ఆధారంగా చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఒకే కుటుంబంలో ఐదు ఆధార్ కార్డులు ఉంటే ఒక్కొక్కరికి రెండు బస్తాలు ఇస్తే మిగిలిన రైతులకు యూరియా దొరకదని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు సరిపడినంత యూరియాను వెంటనే సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. అధికారులు యూరియా స్టాక్‌కు సరిపడా కూపన్లను జారీ చేసి పంపిణీ చేశారు. మళ్లీ యూరియా ఎప్పుడు వస్తుందో తెలియదని, పంటలకు ఇబ్బందులు ఏర్పడతాయని రైతులు ఆవేదన చెందారు.



## ఆదర్శ ఉపాధ్యాయ నేత జియావుద్దీన్

**భద్రాచలం ప్రభాతవార్త :**



శనివారం భద్రాచలంలోని పాత ఎల్‌ఐసి ఆఫీస్ ఎదురుగా ఉన్న ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో ఎస్ డి జియావుద్దీన్ సంస్మరణ సభ డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ముందుగా డివిజన్ కార్యాలయంలో అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు, గౌరవ సలహాదారు మాదిరెడ్డి రామ్మోహనరావు, కోశాధికారి డి.కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు చంద్ర సుబ్బయ్య చౌదరి, ఉపాధ్యక్షుడు ఎస్.రాజబాబు,టి. శివప్రసాద్. టెలికాం డిపార్ట్మెంట్ ఆల్ పెన్షనర్స్ నేత విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, ఐటిసి భద్రాచలం నేత అజయ్ కుమార్ తదితరులు చిత్రపటానికి పూలదండలు వేసి పూలు చల్లి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జరిగిన సమావేశంలో అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. భద్రాచలం డివిజన్లోని ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన విద్యారంగం అభివృద్ధి కోసం అటు విద్యార్థుల కోసం ఇటు ఉపాధ్యాయ వర్గానికి తమ సమస్యలు పరిష్కరించుకోవడానికి పోరాటాలు నిర్వహించిన ఉపాధ్యాయ నేత జియావుద్దీన్ అని, వీ రు భద్రాచల సమీపంలోని కొత్తూరు నారాయణపురంలో ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి రోజులలో గిరిజన బాలబాలికలు ఆడుకొనుటకు ఆటస్థలం కూడా లేని పరిస్థితిలో గ్రామస్తులను సమీకరించి వారికి ఆట స్థలం లేని విషయాన్ని తెలుపుతూ వారిని చందాల రూపంలో ఇచ్చుకునే లాగ కృషి చేసి ఉపాధ్యాయుల వద్ద కూడా తాను ఇస్తూ ఉపాధ్యాయుల దగ్గర చందాల రూపంలో తీసుకొని కొత్తూరు నారాయణపురంలో అర ఎకరం పొలం కొనుగోలు చేసి పాఠశాలకు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఎస్. రాజబాబు, మాదిరెడ్డి రామ్మోహనరావు, ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్,సుబ్బయ్య చౌదరి,డి. కృష్ణమూర్తి తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో దుర్గాప్రసాద్. కన్నయ్య లాల్. యాట కాని సత్యనారాయణ. మల్యాల కిషన్ రావు .పరిటాల సుబ్బారావు. పంపన సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ లో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు



**సారపాక ,సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** సారపాక లోని బ్రిలియంట్ విద్యాసంస్థల నందు ఉపాధ్యాయులు విద్యార్థులు సాంప్రదాయ దుస్తులను ధరించి పలు రకాల పూలతో బతుకమ్మలను చేసి జానపద పాటలు నృత్యాలతో తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా అంగరంగ వైభవంగా బ్రిలియంట్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో శనివారం బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ పండుగను 9 రోజులు పాటు వివిధ రకాల పసుపు రంగు పూలతో బతుకమ్మ ను అలంకరించి ఆటపాటలతో ఆనందోత్సాహాల మధ్య మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ.ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి ఎన్ ఆర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే అత్యంత పెద్ద పండుగ బతుకమ్మ పండుగ ఈ పండుగ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందినప్పటికీ బతుకమ్మ అంటే తెలంగాణ తెలంగాణ అంటే బతుకమ్మగా ఈ పండుగను తెలంగాణ రాష్ట్ర ప్రజలే కాక నేడు ప్రపంచవ్యాప్తంగా మహిళలు వివిధ రకాల పూలను సేకరించి బతుకమ్మలను పేర్చి ప్రతిరోజు ఒక్కొరకమైన నైవేద్యాల్ని సమర్పిస్తూ చివరి రోజు సద్దుల బతుకమ్మను నిమజ్జనం చేస్తారు బతుకమ్మ పండుగను చేయడం అంటే ప్రకృతి సౌందర్యాన్ని వనరులను కాపాడటంలో ప్రజల శాస్త్రీయ విధానం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది అన్నారు విద్యార్థులకు చదువుతోపాటు సంస్కృతి సంప్రదాయాలపై సమాజం పట్ల అవగాహన కల్పించాలని ఉద్దేశంతోనే ఈ వేడుకలను నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్య అత్యవసరం

### - విశ్రాంత ఐఏఎస్ అధికారి ఐ. వి.సుబ్బారావు

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**



ప్రాథమిక విద్యలో పూర్వ ప్రాథమిక విద్య ప్రవేశపెట్టడం అత్యంత ఆవశ్యకమని దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన ప్రణాళికలు రచిస్తున్నదని విశ్రాంత ఐఏఎస్ అధికారి ఐ వి సుబ్బారావు అన్నారు. బూర్గంపహాడ్ మండలంలోని నాగినేని ప్రోలు ప్రాథమిక పాఠశాలలో ఉన్న అంగన్వాడీ పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి పరిశీలించి అక్కడి పిల్లలతో మాట్లాడారు. అనంతరం అంగన్వాడి కార్యకలాపాల గురించి అక్కడే అంగన్వాడీ టీచర్ స్థానిక సూపర్వైజర్ తో మాట్లాడి తెలుసుకున్నారు. పిల్లలకు అందించే వివిధ రకాలైన పోషక పదార్థాలు అదేవిధంగా తల్లులకు అందించే పోషక ఆహారం గురించి తెలుసుకున్నారు. పాఠశాల ఆకర్షణీయంగా తీర్చిదిద్దటం పట్ల అక్కడి అంగన్వాడి కేంద్ర సిబ్బందిని ప్రశంసించారు. అనంతరం అదే పాఠశాలలోని కృత్రిమ మేధ ద్వారా ఎఫ్ ఎల్ ఎన్ అభివృద్ధి కార్యక్రమాన్ని పరిశీలించి ఈ కార్యక్రమం పిల్లలు అభ్యసన మెరుగుపరచుకోవటానికి గొప్ప అవకాశం అని దీనిని సమర్థవంతంగా వినియోగించి అన్ని పాఠశాలల్లో అమలయ్యేటట్లుగా చూడాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ ఐఏఎస్ అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ విద్యాచందన, జిల్లా విద్యాశాఖ అధికారి బి నాగలక్ష్మి, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు నాగ రాజశేఖర్, సతీష్ కుమార్, సైదులు, మండల విద్యాశాఖ అధికారి ఎదునరసింహారాజు, అధికారులు పాల్గొన్నారు.

## పర్ణశాలను సందర్శించిన నూతన ఈవో

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**



నూతనంగా కార్యనిర్వహణ అధికారిగా బాధ్యతలు తీసుకున్న కె.దామోదర్ రావు శనివారం భద్రాచల అనుబంధ ఆలయం అయిన పర్ణశాల దేవస్థానంను సందర్శించారు. వారిని ఆలయ సాంప్రదాయా ప్రకారం ఆలయ మర్యాదలతో స్వాగతించి అర్చన వేద ఆశీర్వచనం గావించి కుటీరం తదితర ప్రదేశాలను చూపించి అన్ని వివరించడం జరిగింది ప్రసాద్ స్కీం ద్వారా జరుగుతున్న పనులను పర్యవేక్షించి సంబంధిత కాంట్రాక్టర్ వారిని జరిగే పనులు అన్నిటిని వేగవంతం చేయాలని దేవస్థానమునకు ఎటువంటి ఆలస్యం జరగకుండా పని పూర్తి చేసి అప్పగించాలని సూచించారు దేవస్థానం చెందిన వంటశాల స్టోర్స్ కౌంటరు తదితర అన్ని ప్రదేశాలను నిశితంగా పరిశీలించి అందరికీ విధులు సక్రమంగా నిర్వహించే విధంగా సూచనలు జారీ చేశారు వీరితో పాటుగా ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి శ్రావణ్ కుమార్ సిసి శ్రీనివాసరెడ్డి పాల్గొనగా ఆలయించార్జ్ అనిల్ కుమార్ వారు అన్ని వివరాలను ఈవో వారికి తెలియపరిచారు. అర్చక స్వాములు భార్గవాచార్యులు వెంకటాచార్యులు, నరసింహాచార్యులవారు ఉన్నారు.

## పర్ణశాలలో టీఎస్ ఎన్పీడీసీఎల్ ప్రాజెక్టు డైరెక్టర్

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

పర్ణశాల క్షేత్రమునకు మోహన్ రావు ప్రాజెక్టు డైరెక్టర్ టీఎస్ ఎన్పీడీసీఎల్ వారు స్వామివారి దర్శనార్థమై విచ్చేసి నారు వారిని ఆలయ ధ్వజస్తంభం నుండి ఆలయ సాంప్రదాయాల మేరకు ఆలయ అధికారులు, అర్చక స్వాములు స్వాగతం పలికి అర్చన వేద ఆశీర్వచనం చేసినారు వీరితో ఆలయ ఇంచార్జి అనిల్ కుమార్, కోటి విష్ణువర్ధనాచార్యులు వెంకటాచార్యులు, భద్రాచలం డిఇ జీవన్, చర్ల డిఈ ప్రభాకర్, తిని మోహన్, విద్యుత్ శాఖ సిబ్బంది ఉన్నారు. తదుపరి వారు పర్ణశాల కుటీరం సందర్శించుట జరిగింది.




## భద్రాద్రి రామయ్య సేవలో ప్రముఖులు

**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ భీమపాక నగేష్ కుటుంబ సమేతంగా దర్శించుకోగా.. బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే రంగారావు, రిటైర్డ్ ఐఏఎస్ ఐ.వి.సుబ్బారావు, ఇండియన్ క్రికెటర్ వివిఎస్ లక్ష్మణ్ దర్శించుకున్నారు. తొలుత ధ్వజస్తంభ పీఠాన్ని దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహింప చేశారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు భద్రాచల శ్రీ సీతారామ దేవస్థానం ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం లక్ష్మీ తాయారు అమ్మవారు సన్నిధిలో వేద పండితులు వేదాశీర్వచనం అందజేయగా ఆలయ అధికారులు శాలువాతో సత్కరించి శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.



## రాహుల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**చర్ల, సెప్టెంబర్ 20,( ప్రభాతవార్త ) :**



రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో శనివారం బతుకమ్మ సంబరాలను చిన్నారులచే ఘనంగా నిర్వహించారు. నేడు బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా ఎంగిలిపూల బతకమ్మతో ఈ ఉత్సవాలు ప్రారంభం అవుతాయి..దశరా సెలవలు ప్రారంభం అవడంతో తెలంగాణా సాంప్రదాయ ఉత్సవాన్ని చిన్నారులకు తెలిసే విధజగా ముందుగానే పండుగ భోగ ఉట్టిపడేలా ఉత్సవాలను చేపట్టారు...బుడిబుడి బుడతలు చిన్నారి పాపలు బతమ్మలను ఇంటి వద్ద నుండి తీసుకొని గద్దెలాగా ఏర్పాటు చేసిన ప్రదేశంలో బతుకమ్మలను పేర్చి పాటలతో అలరించారు.తెలంగాణాలో అతిపెద్ద సాంప్రదాయ ఉత్సవంపై పాఠశాల యాజమాన్యం చేసిన కృషి చిన్నారుల పాటలు పలువురిని అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు.వర్మరాజు ఉపాధ్యాయులు మీసాల మాధురి మోనిక లావణ్య శిరిష సుప్రియ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## చిమ్మపూడి హై స్కూల్‌కు వాయిద్యం డ్రమ్స్ వితరణ చేసిన గుండ్ల ముత్తయ్య

**రఘునాథపాలెం సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** రఘునాథపాలెం మండలం చిమ్మపుడి హైస్కూల్‌కి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుండ్ల ముత్తయ్య సుమారు 6 వేలు విలువ గల వాయిద్యం డ్రమ్స్ అందజేశారు. చిమ్మాపూడి హైస్కూల్ నంద శనివారం పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేయటం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుండ్ల ముత్తయ్య ను ఆవాహనించగా వారు విద్యార్థుల్లో చైతన్యం కలిగించే విధంగా విద్యా బుద్ధులు క్రీడలు ఆహ్లాద కరమైన వాయిద్యం వాయించాలి అని 6000 రూపాయలతో డ్రమ్స్ ను ప్రధానోపాధ్యాయులు జు లలిత భవానికి అందించటం జరిగినది. ఈ సందర్భంగా పిల్లలో ఆనందోత్స వాల తో డ్రమ్ములను వాయించి ఆనందపడ్డారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఉపాద్యాయులు వెంకటేశ్వరరావు, రమణ, మనోజు, సక్రాం, కాశయ్య, వనశ్రీ, రజిత, ఉమాదేవి, రుక్మిణీ, విద్యార్థుల తల్లిదండ్రులు మాజీ ఎస్ఎంపి చైర్మన్ జింకల ఊపిందర్, మద్దుల వెంకటేశ్వరరావు, తోట శ్రీను, ముద్రబోయిన పుల్లయ్య, అర్వపల్లి గిరి, ఉమర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## ఖమ్మం కార్పొరేషన్‌లో విస్తృత శుభ్రతా కార్యక్రమాలు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త సెప్టెంబర్ 20:**

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో శానిటేషన్, పర్యావరణ పరిరక్షణ, ప్రజలలో అవగాహన పెంపు లక్ష్యంగా విస్తృత శుభ్రతా కార్యక్రమాలను చేపట్టింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా రహదారుల శుభ్రపరచడం, డ్రైన్ల తవ్వకం మరియు శుభ్రత, బహిరంగ ప్రదేశాల్లో పిచ్చి మొక్కలు, పొలాల కత్తిరింపు, చెత్త సేకరణ కేంద్రాల తొలగింపు, నీరు నిలిచిపోయిన ప్రదేశాల్లో నీటిని తొలగించడం, ఖాళీ ప్రదేశాల శుభ్రపరచడం వంటి చర్యలు చేపట్టబడ్డాయి. అలాగే నివాస ప్రాంతాలు, ప్రజా ప్రదేశాల్లో డెంగ్యూ మరియు కాలానుగుణ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వాడినంత మానేసే ప్లాస్టిక్ ఉత్పత్తులపై నిషేధాన్ని కఠినంగా అమలు చేస్తున్నారు. సాధారణ శుభ్రతపై ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతూ అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. ఈ చర్యల ప్రధాన ఉద్దేశాలు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, పర్యావరణ స్థిరత్వాన్ని ప్రోత్సహించడం, ఖమ్మం నివాసితులలో పౌర బాధ్యతను పెంపొందించడం. కార్పొరేషన్ అధికారులు ఈ కార్యక్రమాలను ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంలో క్రమబద్ధంగా కొనసాగిస్తామని, నగరాన్ని శుభ్రంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.



## కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందజేసిన కార్పొరేటర్ చామకూరి

**ఖమ్మం అర్బన్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :**

ఖమ్మం నగరం 19వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారుల ఇంటికి వె అందజేయడం శనివారం జరిగినది. ఈ కార్యక్రమంలో పాషా, నర్సి రెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**

బతుకమ్మ పండుగ పురస్కరించుకుని శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు సందడిగా సాగాయి. సాంప్రదాయ వస్త్రాలు ధరించిన విద్యార్థినులు పూలతో బతుకమ్మ పేర్చి ఆడిపాడారు. ఆటపాటలతో పాఠశాల కోలాహలంగా మారాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్ పర్సన్ నిష్టాశర్మ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, నేటి తరం యువతకు బతుకమ్మ గురించి తెలుపవలిసిన అవసరం మనందరిపైన ఉన్నదని తెలిపారు. దసరా, బతుకమ్మల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థినులు సంప్రదాయక బట్టలు ధరించి, వివిధ రకాల పూలతో పేర్చిన బతుకమ్మలను ప్రత్యేకంగా అలంకరించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.



## జాన్సన్ కిడ్స్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ఖమ్మం, సెప్టెంబర్ 20,( ప్రభాతవార్త ) :**

స్థానిక న్యూ ఇరా జాన్సన్ కిడ్స్ పాఠశాలలో శనివారం బతుకమ్మ సంబరాలను చిన్నారులచే ఘనంగా నిర్వహించారు. నేడు బతకమ్మ ఉత్సవాలలో భాగంగా ఎంగిలిపూల బతకమ్మతో ఈ ఉత్సవాలు ప్రారంభం అవుతాయి.. దసరా సెలవులు ప్రారంభం అవడంతో తెలంగాణా సాంప్రదాయ ఉత్సవాన్ని చిన్నారులకు తెలిసే విధంగా ముందుగానే పండుగ శోభ ఉట్టిపడేలా ఉత్సవాలను చేపట్టారు... బుడిబుడి బుడతలు చిన్నారి పాపలు బతుకమ్మలను ఇంటి వద్ద నుండి తీసుకొని పాఠశాల ఆవరణలో పేర్చి పాటలతో అలరించారు. తెలంగాణాలో అతిపెద్ద సాంప్రదాయ ఉత్సవంపై పాఠశాల యాజమాన్యం చేసిన కృషి పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. చిన్నారుల పాటలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.













## ఖమ్మం నగరంలో శానిటేషన్‌పై కమిషనర్ విస్తృత పర్యటన

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త సెప్టెంబర్ 20:**



ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో శుభ్రత, శానిటేషన్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించిన మున్సిపల్ కమిషనర్ ఈరోజు ఉదయం 53, 46, 47, 48 మరియు 05వ డివిజన్లలో పర్యటించారు. పర్యటనలో భాగంగా ఆయా డివిజన్లలోని ప్రధాన రహదారుల శుభ్రత, డివైడర్ల నిర్వహణ, చెత్త తరలింపు, రోజువారీ శుభ్రతా కార్యక్రమాల స్థితిగతులను స్వయంగా పరిశీలించారు. గతంతో పోల్చితే ప్రస్తుతం శానిటేషన్ స్థితి మెరుగుపడినప్పటికీ, ఇంకా మరింత కృషి అవసరమని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేస్తూ రహదారులపై చెత్త, మట్టి, దుబ్బ వంటి అనర్థాలు కనిపించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను హెచ్చరించారు. ఏవైనా నిర్లక్ష్యం చోటుచేసుకుంటే సంబంధిత సానిటరీ జవాన్, సానిటరీ ఇన్స్పెక్టర్, మిషన్ ఇన్‌చార్జ్‌లపై తక్షణ చర్యలు తీసుకుంటానని, ఇది చివరి హెచ్చరికగా పరిగణించాలని స్పష్టం చేశారు. ప్రతిరోజూ స్వీపింగ్ మిషన్ల ద్వారా అన్ని మెయిన్ రోడ్లను తప్పనిసరిగా శుభ్రం చేయాలని, స్వీపింగ్ మిషన్ చేరని చోట్ల వర్కర్లను వినియోగించాలని ఆదేశించారు. అలాగే ప్రతి రోజు శుభ్రతకు సంబంధించిన పూర్తి వివరాల రిపోర్ట్, స్వీపింగ్ మిషన్ల పనితీరుకు సంబంధించిన నివేదికలు తప్పనిసరిగా కమిషనర్ కి సమర్పించాలని సూచించారు. సిబ్బంది ఎవరైనా సెలవు కావాలనుకుంటే డిప్యూటీ కమిషనర్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డివైడర్ల నిర్వహణ విషయంపై కమిషనర్ గారు ప్రత్యేక దృష్టి సారించి, ఎక్కడైతే డివైడర్లు దెబ్బతిన్నాయో వాటిని మరమ్మత్తు చేసి అందంగా, శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అదేవిధంగా నీది। రోడ్డులో పర్యటించిన సందర్భంగా, అక్కడ నీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని, నీటి ప్రవాహం సక్రమంగా ఉండేలా కాలువలు ఏర్పాటు చేయాలని సూచించారు. బైపాస్ ఫ్లైఓవర్ పరిసరాల్లో పిచ్చి మొక్కలు, చెత్త పూర్తిగా తొలగించేలా యంత్రాలు, కార్మికులను సమర్థంగా వినియోగించాలని ఆదేశించారు. జటాయు వాహనాలు, స్వీపింగ్ మిషన్లు, ఇతర శానిటేషన్ పరికరాలను సమర్థవంతంగా వినియోగిస్తే రహదారులన్నీ శుభ్రంగా, చెత్త లేకుండా ఉంచవచ్చని కమిషనర్ పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుంటూ సమిష్టిగా కృషి చేస్తే నగరంలో శానిటేషన్ స్థాయి మరింత మెరుగుపడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.




## మండలంలో రేగా కాంతారావు పర్యటన

**- పలు కుటుంబాలకు పరామర్శ**

**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20 :**

అశ్వాపురం మండలంలోని పలు గ్రామాలలో పినపాక మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఈ సందర్భంగా మిట్టగూడెం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త కోర్సా మంగయ్య క్యాన్సర్ వ్యాధితో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి,అదే గ్రామానికి చెందిన పాండ్రు సతీష్ గుండెకు సంబంధించిన ఆపరేషన్ చేపించుకోగా వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం మల్లెలమడుగు గ్రామం పంచాయతీలో అనారోగ్యంతో బాధపడుతున్న మండ్రు నరసింహారావు ను పరామర్శించి అనంతరం ప్రైవేటు ఉపాధ్యాయులు కొండా తిరుపతయ్య సతీమణి శ్రీ లక్ష్మీ ఇటీవల ఖమ్మంలో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని రాగా వారి యొక్క క్షేమాలు అడిగి తెలుసుకుని మనోధైర్యాన్ని కలిగించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి



అమరేందర్ యాదవ్,పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,మండల పార్టీ నాయకులు కోర్సా దుర్గారావు, చావా రాఘవులు, గుంపెనా శ్రీను, కోడి గంగన్న, మిట్టకంటి సురేందర్ రెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు చల్లా రాజేష్,మామిళ్ళ రాంబాబు, తూము చిన్న రాఘవులు, మామిడి శ్రీను, లకావత్ రామారావు, ఈసంపల్లి పున్నారావు, చంపు వెంకన్న, తాటి భద్రం, తోకల రమేష్, రెడ్డి రాజుల శ్రీకాంత్, బోల్లా రాము, బాబురవు బేతం నవీన్ తదితర నాయకులు పాల్గొన్నారు.




## రైతుల ఆర్థిక అభివృద్ధికై జాతీయ ఉపాధి హామీ పథకం

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20:**



దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో రైతుల ఆర్థిక తోడ్పడు కోసం ఉపయోగ పడే రైతు కూలీల కుటుంబాల కోసం 100 రోజులు ఉపాధి కల్పించే నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన జాతీయ ఉపాధి హామీ కార్మికులకు పనిముట్లు పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకంతో గ్రామాలలో ఉన్న రైతు కూలీలకు వంద రోజుల ఉపాధి కల్పిస్తూ పనులు లేక ఇతర ప్రాంతాలకు వారు వలస వెళ్లకుండా వారికి స్థానికంగా నే పనులు కనిపిస్తూ ఉపాది పొందేలా ఆర్థిక తోడ్పడు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో గ్రామీణ ప్రాంతాలలోని చిన్నకారు,సన్న కారు రైతులు,వ్యవసాయ కూలీలు,నిరుపేద కుటుంబ సభ్యులు స్థానికంగా ఉపాధి పొందడం జరుగుతుంది అని తెలిపారు.ప్రతి ఒక్క ఉపాధి కూలీలకు పని కల్పించే లక్ష్యంతో పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.ఈ పథకంతో రైతులకు తమ పొలాలలో నీటి కుంటలు, చెరువుల మరమ్మతులతో పాటు భూమి చదును చేయించుకునే అవకాశం ఉందని తద్వారా రైతులకు ఆర్థికంగా ఖర్చు తగ్గుతుందని అన్నారు. ఉపాధి హామీ పథకంలో రైతులకు మరింత సహకారం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు మహిళలకు విద్యార్థు లకు ఎన్నో సంక్షేమ పథకాలు రూపొందించి పారదర్శకంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇల్లులు, 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు, సన్న బియ్యం పంపిణీ, 500 రూపాయలు సబ్సిడీతో గ్యాస్, ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు వసతి సౌకర్యాలు కల్పన ఆశ్రమ పాఠశాలలో సన్న బియ్యంతో విద్యార్థులకు నాణ్యమైన భోజన అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లులు కొత్త రేషన్ కార్డులు నిరంతరం అందించడం జరుగుతుంది అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ అందించడమే కాకుండా ఎకరాకు 12 వేల రూపాయల పెట్టుబడి సహాయాన్ని అందించడం జరుగుతుందన్నారు. తెలంగాణాలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తుందని పారదర్శకంగా పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు.అనంతరం ఉపాధి హామీ కూలీలకు సామాగ్రిని పనిలో ఉపయోగపడే పనిముట్లను పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఏడిఏ తాతారావు, ఎంపీడీవో సునీల్ కుమార్, తహసిల్దార్ గోపాలకృష్ణ, అగ్రికల్చర్ ఏవో వెంకటేశ్వర్లు, పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు మధు,అటవీ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ గుమ్మడి వినీత,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామనాథం, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి,మాజీ సర్పంచులు గోగ్గల నాగేశ్వరరావు,తోలెం కళ్యాణి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన నాయకులు కొర్సా ఆనంద్, నియోజకవర్గ మైనార్టీ నాయకులు బషీరుద్దీన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి,శ్రీనివాసరెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, ఉడుముల లక్ష్మారెడ్డి, పంచాయతీల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమిలీలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20 :**

అశ్వాపురం మండలంలోని ఎమిలీ పబ్లిక్ స్కూల్ పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా ఎమిలీ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ ములకలపల్లి గోపీనాథ్ మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలను పాఠశాలలో జరుపుకోవడం చాలా సంతోషకరమైన విషయమని, విద్యార్థులకు బతుకమ్మ పండుగ రాష్ట్ర పండుగని,తెలంగాణ రాష్ట్ర గొప్పతనం గురించి వివరిస్తూ 9 రోజులు వరుసగా జరుపుకునే ఈ బతుకమ్మ పండుగలో ఎంగిలి పువ్వు బతుకమ్మ మొదలు సద్దుల బతుకమ్మ వరకు పండుగను ఘనంగా నిర్వహించుకొని గంగమ్మ ఒడిలోకి చేరుస్తారని,బతుకమ్మ వేడుకలు రాష్ట్రానికి ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత నుంచి చాలా ఘనంగా రాష్ట్ర మంతట



నిర్వహిస్తూ మన రాష్ట్రాన్ని చూసి పక్క రాష్ట్రాల్లో కూడా బతుకమ్మ వేడుకలు నిర్వహించటం చాలా సంతోషకరమని.. విద్యార్థులందరూ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ పండుగను గుర్తుపెట్టుకొని మిగిలిన రోజులు కూడా బతుకమ్మ వేడుకల్లో పాల్గొనాలని సంతోషకరంగా ఉండాలని విద్యార్థులను దీవించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయురాలు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌నగర్‌కు సోలార్ విద్యుత్ సౌకర్యం

**-టీజీఎన్‌పీడీసీఎల్ పీడీ వి.మోహన్‌రావు**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20 :**

మణుగూరు మండల పరిధిలో విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న వైఎస్ఆర్‌నగర్‌కు సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు టీజీఎన్‌పీడీసీఎల్ పీడీ వి.మోహన్‌రావు తెలిపారు. ఆయన శనివారం వైఎస్ఆర్‌నగర్‌ను సందర్శించి ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి సోలార్ విద్యుత్ లైన్ ఏర్పాటులో భాగంగా పోల్స్ ఇతర సామాగ్రి ఏర్పాటు చేయుటకు సాధ్యాసాధ్యలను పరిశీలించి త్వరలో విద్యుత్ వెలుగులు



అందజేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డీఈ కె. జీవన్‌కుమార్, కన్‌స్ట్రక్షన్ డీఈ వెంకటేశ్వర్లు, ఏడీఈ ఉమారావు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు రూ.40లక్షల ప్రమాద భీమాపై అవగాహన

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20 :**

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు రూ.40లక్షల ఉచిత ప్రమాద భీమా వర్తింపజేసే సదుపాయంపై సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టర్లతో ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు అవగాహన సదస్సు నిర్వహించారు. సింగరేణి సంస్థ, హెచ్‌డీఎఫ్‌సీ, పంజాబ్ నేషనల్ బ్యాంకులతో చేసుకున్న ఒప్పందంలో భాగంగా ఉచిత ప్రమాద భీమా సదుపాయం ప్రతి కాంట్రాక్టు కార్మికునికి సెప్టెంబర్ నెల నుంచి తప్పని సరిగా వర్తించేలా వారి జీతభత్యాల చెల్లింపులను ఒప్పందం చేసుకున్న బ్యాంకుల నుండే లావాదేవిలు జరిగేలా ఖాతాలు మార్చాలని యాజమాన్యం ఆదేశించినట్లు ఏరియా జీఎం రామచందర్ కాంట్రాక్టర్లకు స్పష్టం చేశారు. కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు వారి



సంక్షేమ దృష్ట్యా రూ.40లక్షల ప్రమాద భీమా సదుపాయాన్ని అందించేందుకు సీఎండి ఎన్ బలరాం, డైరెక్టర్(పా) గౌతమ్ పోట్రు చేసిన కృషికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం బి. శ్రీనివాసచారి, డీజీఎం (పర్సనల్)ఎస్. రమేష్, డీవైసీఎంవో డాక్టర్ జ్యోతిర్మయి, ఏరియా అధికారులు భైరెడ్డి వెంకటేశ్వర్లు, నర్సింహారావు, సతీష్, తిరుపతి, శ్రీనివాస్, ప్రవీణ్‌లతో పాటు అన్ని గనుల సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరగా పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**- పినపాక నియోజకవర్గం ట్రైబల్‌వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే పాయం**



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20 :** అన్ని రకాల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా ఇల్లందు గెస్ట్ హౌజ్ నందు పినపాక నియోజకవర్గంలోని ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారులతో పినపాక ఏజెన్సీలోని ఏడు మండలాల్లో 176 వర్క్‌లు రూ.203.85 కోట్ల వ్యయంతో జరుగుతున్న పలు రకాల అభివృద్ధిపనులపై ప్రత్యేకంగా రివ్యూ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని, పెండింగ్ పనులు వెంటనే పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే 45 వర్కులు పూర్తి చేసనట్లు, 58 వర్క్‌లు జరుగుతున్నట్లు, త్వరలో 57 వర్క్‌లు ప్రారంభించనున్నట్లు మరో16 వర్కులు టెండర్ స్టేజ్‌లో ఉన్నట్లు తెలిపారు. కొత్తగా అభివృద్ధిపనులకు ప్రతి పాదనలు తయారు చేసి అందజేయాలన్నారు. అవసరమైన నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి తీసుకు వచ్చి పనులు పూర్తి చేస్తానని అన్నారు. తొలుత ఆయన నియోజకవర్గంలో జరుగుతున్న పలురకాల అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో డీఈలు మధుకర్, రాజు, ఏఈలు ఐపీఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.

# మార్గదర్శనిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు..

## - ఆటపాటలతో అలరించిన విద్యార్థినులు



ఇల్లెందు, సెప్టెంబర్ 20, (ప్రభాతవార్త):

పట్టణంలోని మార్గదర్శిని స్కూల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం నుంచి దసరా సెలవులు కావడంతో ముందస్తుగా పాఠశాలలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. విద్యార్థినిలు పోటాపోటీగా, చక్కగా బతుకమ్మలను పేర్చి పాఠశాలకు తీసుకువచ్చారు. అనంతరం పాఠశాలలో బతుకమ్మ పాటలతో విద్యార్థినులు నృత్యం చేస్తూ సంతోషంగా గడిపారు. తెలంగాణ ఆడపడుచులకు అతి పెద్ద పండుగ బతుకమ్మ వేడుకల్లో విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో ఆకట్టుకున్నారు. పట్టణంలోని మార్గదర్శిని స్కూల్లో బతుకమ్మ వేడుకలను మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, డైరెక్టర్లు యాదగిరి రాంబాబు, రాధాకృష్ణ ప్రారంభించారు. నేటి సమాజంలో సెల్ ఫోన్లు, టీవీలకే పరిమితమవుతున్న విద్యార్థులకు సాంప్రదాయ యుతంగా పండుగల గొప్పతనాన్ని తెలియజేసేందుకు వేడుకలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయల ప్రతీక బతుకమ్మ

## -పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, (ప్రభాతవార్త, సెప్టెంబర్ 20 :



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయల ప్రతీక బతుకమ్మ అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని శ్రీవిజ్ఞాన్ స్కూల్ నందు నిర్వహించిన బతుకమ్మ సంబురాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బతుకమ్మ పండుగ ప్రకృతితో ముడిపడి ఉన్న ప్రత్యేక పండుగ అని ప్రత్యేకించి మహిళలు పార్వతిదేవిని వివిధ రూపాల్లో కొలుచుకునే వేడుక అని, పండుగ ప్రాశస్త్యం ప్రతి విద్యార్థికి అర్థమయ్యే రీతిలో వివరించేందుకు భావితరాలు ఈ పండుగను మరింత ఘనంగా నిర్వహించుకునేందు ప్రైవేట్ విద్యా సంస్థలు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. తొలుత బతుకమ్మలను అలంకరించిన విద్యార్థులు ఆట పాటలతో బతుకమ్మను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సప్పిడి సాంబశివరెడ్డి, రజిత, రత్నకుమార్, దుర్గాదేవి, ధనలక్ష్మీ, సోమేష్, సాజిదా, రోహిత తదితరులు పాల్గొన్నారు.

### -ఎక్సలెంట్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు...

మణుగూరులో ఎక్స్‌లెంట్ హైస్కూల్ నందు శనివారం ముందస్తుగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు కలిసి బతుకమ్మల వద్ద ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఖాదర్. డైరెక్టర్లు యాషఫ్, యాకూబ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### - సింగరేణి హైస్కూల్‌లో...

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోని సింగరేణి హైస్కూల్ నందు శనివారం ముందస్తుగా బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. అందరూ విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు కలిసి బతుకమ్మల వద్ద ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఆర్.కళ్యాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే హరిప్రియ

## - నియోజకవర్గ ప్రజలకు బతుకమ్మ ప్రారంభ శుభాకాంక్షలు

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 20, (ప్రభాతవార్త):



ఇల్లందు నియోజకవర్గ ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ ఎంగిలి పూల బతుకమ్మ ప్రారంభం సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలు ఎంతో ఇష్టంతో పూలను పేర్చి గౌరమ్మను తీర్చి కోరిన కోరికలు ఫలించాలనే నమ్మకంతో ఈ పండుగను ఎంతో పవిత్రంగా భావించి జరుపుకుంటారన్నారు. పువ్వులను పూజించే ఈ పండుగ తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు బతుకమ్మలను పేర్చేందుకు ఎక్కువగా తంగేడుపూలను ఉపయోగిస్తారని, అందుకు గాను తంగేడు పువ్వును రాష్ట్ర పువ్వుగా ప్రకటించి, ఈ బతుకమ్మ ప్రాధాన్యతను, తెలంగాణ సంస్కృతి సంప్రదాయ ఆచార వ్యవహారాలను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచానికి చాటి చెప్పారన్నారని, అటువంటి తెలంగాణకు ప్రత్యేకమైన బతుకమ్మ పండుగను మన ఆడబిడ్డలు ఎంతో ఆనందోత్సవాల నడుమ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# విద్యార్థులు మంచి భవిష్యత్‌కు మార్గం నిర్దేశం చేసుకోవాలి

## - మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి

మణుగూరు, (ప్రభాతవార్త, సెప్టెంబర్20 :



విద్యార్థులు మంచి భవిష్యత్‌కు మార్గ నిర్దేశం చేసుకోవాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి అన్నారు. ఆయన శనివారం మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ఆవరణంలోని గ్రంథాలయంలో మణుగూరు గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు అధ్యక్షతన నిర్వహించిన మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు.మత్తు పదార్థాల వలన ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని ఎంతో మంది యువత మత్తు పదార్థాలకు ఆకర్షితులై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వాడకం వలన ఎన్నో జీవితాలు నాశనమవుతున్నాయని, సమాజంలో మాదకద్రవ్యాల వాడకాన్ని నిర్మూలించే విధంగా ప్రతిఒక్కరు బాధ్యత వహించాలన్నారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ ప్రధానంగా గ్రామాల్లో, పట్టణ ప్రాంతాలన్ని చోట్ల యువత మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు కలిగి ఉండడం, ఉపయోగించడం నేరం అన్నారు. ప్రత్యేకంగా డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ ప్రిన్సిపాల్ జి. రవి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాగులు నోటుబుక్స్ పంపిణీ

అశ్వాపురం, (ప్రభాతవార్త, సెప్టెంబర్ 20:

అశ్వాపురం మండలంలోని వెంకటాపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శ్రీ సుబ్రహ్మణ్య ఆగ్రో ఏజెన్సీస్ ఆధ్వర్యంలో స్పిక్ కంపెనీ సౌజన్యంతో డాక్టర్ సోమా నితీష్ రెడ్డి పుట్టినరోజు నేపధ్యంలో ఉచితంగా నోటు పుస్తకాలు, బ్యాగులను 80 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్య ఏజెన్సీస్ యజమాని సోమ వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని చదువుతూనే పేదరిక నిర్మూలన సాధించవచ్చని అక్కడి విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్పిక్ కంపెనీ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి మరియు కూసుకుంట్ల శ్రీనివాస్ రెడ్డి,సోమా నితీష్ రెడ్డి,మడకం శరత్, నరేష్,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాజుపేటకు మౌళిక సౌకర్యాలు కల్పించాలి

## -మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబూరావు



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్20 :** మణుగూరు ఓసీ ప్రభావిత గ్రామంగా ఉన్న రాజుపేటకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం ప్యాకేజీ ప్రకటించి గ్రామంలో ఉన్న 360 కుటుంబాలకు ఆర్అండ్ఆర్ కల్పించాలని, గ్రామంలో మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబూరావు డిమాండ్ చేశారు. ఆయన శనివారం మణుగూరులోని రాజుపేట గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి కోసం జరుగుతున్న ప్రేలుళ్ల మూలాంగా శ్లాబ్‌లు, గోడలు కూలి పోతున్నాయని, రెండు తరాల జీవనవిధానం ఇక్కడ కొనసాగుతుందని ఇలాంటి పరిస్థితుల్లో మౌళిక సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్న రాజుపేట గ్రామాన్ని వెంటనే ఖాళీ చేయించి మెరుగైన ప్యాకేజీ ఇప్పించాలని మిడియం బాబూరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట, విఠల్‌రావునగర్, కోటకట్ట ప్రాంత ప్రజలతో తొలుత ర్యాలీగా ఏరియా జీఎం ఆఫీస్ వరకు చేరుకుని జీఎం ఆఫీస్ ముందు ధర్నా చేసి వినతి పత్రం అందజేశారు. అక్కడ నుంచి ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం రాజుపేట గ్రామ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందన కోరుతూ తహసీల్దార్ అద్దంకి నరేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, నెల్లూరి నాగేశ్వరరావు, సత్రపల్లి సాంబశివరావు, కొడిశాల రాములు, బొల్లం రాజు, నైనారపు నాగేశ్వరరావు, అనిత, మంగమ్మ, రాములు పాల్గొన్నారు.

# మునగ తోటను సందర్శించిన కలెక్టర్

అశ్వాపురం,(ప్రభాతవార్త, సెప్టెంబర్ 20 :



అశ్వాపురం మండలం లోని నెల్లిపాక పంచాయితీ నెల్లిపాక గ్రామం లో రైతు మంద్రు నాగసుధీర్ కు జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఇచ్చిన మునగ తోటను ఎల్ వి సుబ్బారావు రిటైర్డ్ ఐఏఎస్, భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, డిఆర్ డి వో విద్యాచందన, ట్రైనీ కలెక్టర్ సౌరవ్ శర్మ సందర్శించారు. ఈ సందర్భంగా రైతును మునగ సాగుచేసిన విధానం,తద్వారా పంట దిగుబడి,ఆదాయం లాభ నష్టాల గురించి అడిగి తెలుసుకున్నారు,ఇంకా ఎటువంటి ప్రోత్సాహకాలు అవసరమై ఉన్నాయి అనే విషయాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో అశ్వాపురం ఎంపీడీఓ రవీంద్ర ప్రసాద్, ఎంపీవో ముత్యాలరావు, ఏపివో సీతారామయ్య, నెల్లిపాక సెక్రటరీ వెంకటేశ్వర్లు, రైతులు విరమచినేని రాజశేఖర్, మంద్రు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి బీమా పథకాలు, బ్యాంకింగ్ సేవల ప్రాముఖ్యతపై అవగాహన

*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని మల్లారం రైతు వేదిక లో ఎస్బిఐ మేనేజర్ సైదులు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత, ప్రధానమంత్రి బీమా పథకాలు, బ్యాంకింగ్ సేవల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఆర్.బి.ఓ.ఎఫ్.ఐ మేనేజర్ భాను పద్మశ్రీ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యతను ప్రధానమంత్రి పథకాలు వాటి ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2014 ఆగస్టు 15న ప్రధానమంత్రి జన్ ధన్ యోజన పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ పథకాన్ని పట్టణ ,గ్రామీణ ప్రాంతాల మహిళలు, సన్న, చిన్నకారు రైతులు, కూలీల వంటి వర్గాలకులతో పాటు ప్రతి కుటుంబానికి బ్యాంకు ఖాతా కల్పించడమే ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం :ఈ పథకం ద్వారా




కేవలం రూ: 20 / వార్షిక ప్రీమియం చెల్లించి రెండు లక్షల రూపాయల ప్రమాద బీమాను పొందవచ్చని, ఈ పథకం 18 నుండి 70 సంవత్సరాల వయసు గల బ్యాంకు ఖాతాదారులకు వస్తుందని తెలిపారు. బీమా సొమ్ము దుర్ఘటన, మరణం లేదా వైకల్యం సందర్భంలో వారిని ఆర్థికంగా సురక్షితంగా ఉంచుతుందని తెలిపారు. పథకంలో ప్రీమియం ఆటో డెబిట్ ద్వారా సులభంగా చెల్లించబడుతుందన్నారు.ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం :ఈ పథకంలో కేవలం రూ : 436/ వార్షిక ప్రీమియం చెల్లించి జీవిత బీమా పొందవచ్చు అని 18 నుండి 50 సంవత్సరాల వయసుగల వారు బ్యాంకు ఖాతాదారులకు ఈ పథకం వస్తుందని తెలిపారు. మరణించిన తర్వాత వారి కుటుంబ సభ్యులకు లభిస్తుందని మొత్తం కూడా ఆటో డెబిట్ ద్వారా చెల్లించబడుతుందన్నారు. అటల్ పెన్షన్ యోజన పథకం :వృద్ధాప్యంలో లో వ్యక్తులు మహిళలు, పురుషులు నెలసరి పెన్షన్ పొందగలుగుతారు.రూ : 1000/ నుండి రూ : 5000/ వేల వరకు నిర్ణీత నెలవారి పెన్షన్ అందించబడుతుందన్నారు. ఈ పథకం యొక్క ముఖ్య ప్రయోజనం తక్కువ పెట్టుబడిలో అధిక ప్రయోజనాలు పొందడం, అటల్ పెన్షన్ యోజన లో పాల్గొనే వ్యక్తుల కోసం వారి ఖాతా నుండి సులభంగా ఆటో డెబిట్ ద్వారా ప్రీమియం తీసుకుపడుతుందని తెలిపారు.సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త ; అలాగే సైబర్ నేరగాళ్ల సంక్షేమ పథకాల పేరుతో, ఉచిత ఆఫర్లు, చైన్ మార్కెట్ స్కీములు, ఇంటి నుంచి పని చేయండి, క్రెడిట్ కార్డు ఆక్టివేట్ చేయాలి అంటూ సైబర్ నేరగాళ్ల కొత్త కొత్త ప్రయోగాలతో ప్రజలను మోసం చేస్తున్నారని వారి నుంచి ఎవరికివారు రక్షించుకోవాలని ప్రజలకు వివరించారు. ఒకవేళ మీరు మోసపోయారని ఏమాత్రం అనుమానం వచ్చినా దగ్గర్లో ఉన్న సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో వాలంటీర్ ఇంటిగ్రేట్ డెవలప్మెంట్ సొసైటీ టీం ఎస్బిఐ కియోస్కి టీం బెల్లంకొండ రామారావు, నర్సశ్రీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బంగారు బతుకమ్మ సంబరాలు

*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శనివారం బంగారు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పిల్లలు



బతుకమ్మను తయారుచేసి ఆడి పాడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మేడిది వెంకటరత్నం బంగారు బతుకమ్మ సంబరాలు గురించి పిల్లలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బంగారు బతుకమ్మ సంబరాలు తొమ్మిది రోజులు పాటు వేడుకలు నిర్వహించడం జరుగుతుందని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ గౌరీ దేవిని పూజిస్తారన్నారు. ఈ పండుగ ప్రకృతిని ఆరాధించే పండుగ అని మహిళా దేవతకు ప్రతీకగా భావిస్తారని తెలిపారు. కార్యక్రమంలో మేడిది రామకృష్ణ,పాఠశాల సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులచే అమ్మపేరిట ఒక మొక్క

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:*

వన మహోత్సవంలో భాగంగా మన దేశ ప్రధాని ఇచ్చిన పిలుపు మేరకు విద్యార్థులచే అమ్మపేరిట ఒక మొక్క నినాదంతో విద్యార్థులచే మొక్కలు నాటించే కార్యక్రమాన్ని అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చేపట్టారు. ఇప్పటికే ఈ విద్యాసంవత్సరంలో అనేక మొక్కలు విద్యార్థులు నాటారని వాటిని సంరక్షించేందుకు కూడా ప్రణాళిక రూపొందించామని, అమ్మపేరిట నాటిన మొక్క భూమాతకు రక్షణ కవచమవుతుందని ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత అన్నారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు మొక్కలు నాటిన వివరాలను ఫోటోతో సహా ఆన్లైన్లో పొందుపర్చగా ఎకో క్లబ్ ఫర్ మిషన్ లైఫ్ వారు పంపిన ప్రశంసాపత్రాలను శనివారం జరిగిన కోక్లబ్ సమావేశంలో విద్యార్థులకు అందించారు. విద్యార్థులకు ఈ ప్రశంసాపత్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి ప్రభాకరాచార్యులు, పాఠశాల ఉపాధ్యాయులు నర్సింహారావు ,కట్టా శ్రీను, పూర్ణ చంద్ర రావు, దుర్గయ్య పాఠశాల ఎకోక్లబ్ ఇంచార్జి మధుబాబు పాల్గొన్నారు.







## పాఠశాలల్లో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు

*అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:*

ఆదివారం నుండి పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించిన నేపథ్యంలో మండల వ్యాప్తంగా పలు పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



శనివారం ముందస్తుగా నిర్వహించారు. తెలంగాణ విద్యాశాఖ ఎకడమిక్ క్యాలెండర్ ప్రకారం నేడు అన్ని పాఠశాలల్లో పేరెంట్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేయడంతో ఈ సంబరాలు మరింత శోభనీయంగా దర్శనమిచ్చాయి. విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు కూడా ఈ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాన్ని కళ్లకు కట్టే విధంగా విద్యార్థులతో తయారు చేయబడిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు అలవాటు చేయడం పండగల పట్ల అవగాహన కల్పించడం ఐక్యమత్యంగా మెలగడం ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు నేర్పవచ్చునని పలు ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## డ్రోన్ పైలెట్ ఉద్యోగ అవకాశాలపై అవగాహన

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:*

వ్యవసాయ కళాశాల ఆశ్వారావుపేటలో శనివారం అసోసియేట్ డీన్ డాక్టర్ జెహేమంత కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యవసాయ డ్రోన్లు, డ్రోన్ పైలెట్ గా ఉద్యోగ అవకాశాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సాయికిరణ్ డ్రోన్ పైలెట్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు డ్రోన్ల వల్ల ఉపయోగాలని అలాగే వివిధ రంగాల్లో ఎలా ఉపయోగిస్తున్నారని తెలియజేశారు. భవిష్యత్తులో విద్యార్థులను డ్రోన్ వ్యాపారవేత్తలుగా తయారు చేయడానికి కావలసిన నైపుణ్యాలను కల్పించి కళాశాలలోని పత్తి మరియు వరి పంటలలో పిచికారి చేసి విద్యార్థులకు నేరుగా చూపించారు. అసోసియేట్ డీన్ డాక్టర్ జె హేమంత కుమార్ పాల్గొని విద్యార్థులు డ్రోన్ వలన లాభాలని విశ్లేషించి భవిష్యత్తులో మంచి రంగాలలో స్థిరపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ నాగాంజలి, డాక్టర్ నీలిమ, స్రవంతి, డాక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## హైకోర్టు కాపీలు అధికారులకు అందజేత

*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :*

దమ్మపేట బస్టాండ్ లో నిర్మిస్తున్న బంకు నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని హైకోర్టు నుంచి అందిన ఉత్తర్వు కాపీలను దమ్మపేట తాసిల్దార్, ఎస్సై, ఎంపీడీవోలకు గ్రామస్తులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ దమ్మ పేట ప్రయాణికుల ప్రాంగణంలో పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని చేపట్టి నిర్మిస్తున్న సంగతి తెలిసిందేనాని దీనిపై బంకు నిర్మాణం ఆపాలని బస్టాండ్ లో ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్మిస్తున్న నిర్మాణాన్ని ఆపాలని, బస్టాండ్ ను అభివృద్ధి పరచాలని 18 రోజులపాటు గ్రామస్తులు నిరవధిక సమ్మె చేశారు. ఆనాడు ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు నిరసన ముగించిన గ్రామస్తుల సహాయ సహకారాలతో మండల కేంద్రంలో బస్టాండ్ అన్యాక్రాంతం అవుతుందని హైకోర్టులో న్యాయమూర్తి భవాని యాదవ్ ఫీల్ దాఖలు చేశారు. బంకు నిర్మాణాన్ని ఆపి ఆర్టీసీ బస్టాండ్ ను యధాతథంగా కొనసాగించాలని వాదించి హైకోర్టు నుంచి స్టే పొందారు. హైకోర్టు నుంచి నిలుపుదల చేయాలన్న వార్త విన్న గ్రామస్తులు హర్షాన్ని వ్యక్తం చేశారు.హైకోర్టు కాపీలు శుక్రవారం సాయంత్రానికి దమ్మపేటకు చేరడంతో గ్రామస్తులు అందరూ కలిసి మండల తాహసిల్దార్ భగవాన్ రెడ్డి, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎస్సై సాయి కిషోర్ రెడ్డిలకు హైకోర్టు కాపీలను అందించారు. తక్షణమే పెట్రోల్ బంకులో నిర్మాణా పనులను నిలుపుదల చేయాలని వారిని కోరారు. కార్యక్రమంలో అత్యం వెంకటేశ్వరరావు, రావు జోగేశ్వరరావు, సోయం వీరభద్రం, ఎస్.కె రెహమాన్, గాజుబోయిన ఏసు, సుంకిపాక ధర్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.



# రైతులెవ్వరు ఆందోళన చెందవద్దు

## కూపన్ల ద్వారా యూరియా పంపిణీ

కారేపల్లి సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

యూరియా కోసం రైతు ఎవరు ఆందోళన చెందవద్దని మండలానికి కేటాయించిన యూరియాను కూపన్ల ద్వారా రైతులకు పంపిణీ చేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య అన్నారు. సింగరేణి మండలంలో అధికారులు రైతులు ఇబ్బందులు పడకుండా 4కేంద్రాల వద్ద యూరియా పంపిణీ ఏర్పాట్లు చేశారు.కారేపల్లి సహకార సంఘం మాణిక్యారం చర్లపల్లి రొట్టె మాకిరేవు రైతు వేదికల వద్ద యూరియా పంపిణీ ప్రక్రియను శనివారం జిల్లా వ్యవసాయ అధికారి



ఏ డి ఏ తుమ్మలపల్లి కరుణశ్రీ సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు పరిశీలించారు. పంపిణీ కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా పోలీస్ రక్షణతో జరుగుతున్న ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రైతుల అవసరాల కనుగుణంగా యూరియా సరఫరా ఉంటుందని తెలిపారు. రైతులకు అందజేసిన కూపన్లపం ఆధారంగా రోజువారి యూరియా పంపిణీ జరుగుతుందని తెలిపారు.కాగామండల కేంద్రమైన కారేపల్లి లో గల సొసైటీ కి సోమవారం 890బ్యాగుల యూరియా వచ్చింది. విషయం తెలుసుకున్న రైతులు తెల్లవారుజాము నుంచే సొసైటీ వద్దకు వద్దకు చేరుకున్నారు. క్రమంగా రైతులు సంఖ్య పెరగటంతో కేంద్రం వద్ద తోపులాట జరిగి ఉద్రిక్తత నెలకొంది. సింగరేణి మండల కేంద్రంలో విశాల సహకార పరపతి సంఘం కార్యాలయం, జిన్నింగ్ మిల్లు ప్రాంగణంలో యూరియా బస్తాల పంపిణీ కొరకు 4014కూపన్లు రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్ ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ ఏ ఈ ఓ లు కారేపల్లి ఎస్సై బైరు గోపి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా బతుకమ్మ వేడుకలు



కారేపల్లి సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

సింగరేణి మండలం ప్రాథమిక పాఠశాల మోకాళ్ళగుంపు లో శనివారం విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు అజ్మీరా వీరు నాయక్ సహ ఉపాధ్యాయులు బానోత్ మంగీలాల్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను విద్యార్థులు స్వయంగా వివిధ రకాల పూలలను సేకరించి బతుకమ్మలు.. అద్భుతంగా, చక్కగా తయారు చేసీ బతుకమ్మలతో.. అట, పాటలతో విద్యార్థులు నృత్యం చేశారు. మన సాంప్రదాయాలు ఆచారాలు అనుగుణంగా నిర్వహించే పండగల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా భారీ ఎత్తున పాల్గొని డీజే పాటలతో బతుకమ్మ నృత్యం చేయడం జరిగింది. గ్రామ మహిళలు కూడా వచ్చి బతుకమ్మ ఆటపాటలతో విద్యార్థులను ఉత్తేజ పరిచ్చారుఅనంతరం బతుకమ్మలను దగ్గర్లో ఉన్న నీటి కాలువలో నిమజ్జనం నిర్వహించారు ఈ కార్యక్రమంలో.మహిళా సమైక్య అధ్యక్షురాలు అనూష, సంగీత, వెంకటరమణ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# వర్కర్లు లేక ఇబ్బందిపడుతున్నాం..



కారేపల్లి,: సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ లో పని చేస్తున్న డైలీ వేజ్, పార్ట్ టైం వర్కర్లకు వేతనాలు పాత జీవో ప్రకారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆశ్రమ పాఠశాలల ఎదుట వర్కర్ల జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మెకు శనివారం కు 9వ రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు వెంకటరమణ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో వర్కర్లు లేక అవస్థలు పడుతున్నామని డైలీ వేజ్ వర్కర్ల వేతనాల చెల్లింపుకు2021 జూన్ 15వ తేదీన ఆర్థిక శాఖ విడుదల చేసిన జీఓ 64 ను ప్రస్తుతం అమలు చేయాలని చూడటం విచారకరమన్నారు. జీవో 64తో వేతనాలు చెల్లిస్తే వర్కర్లకు సగం వేతనాలు తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా జీఓ నెంబర్ 64ను అమలకు పూనుకోని వేతనాలు తగ్గించే ప్రయత్నం చేయటం విచాకరమన్నారు. హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ కు రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇన్సూరెన్స్ వంటి కనీస సౌకర్యాలు లేవన్నారు. ఆందోళన చేసిన ప్రతి సారి హామీ ఇవ్వటం అమలుకు నోచుకోక పోవటం జరుగుతుందన్నారు. సమ్మె 9వ రోజుకు చేరుకున్న ప్రభుత్వం చొరవ తీసుకుని విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో డిప్యూటీ వార్డెన్ ఇస్లావత్ హచ్యా నాయక్, సూర్య, భాస్కరరావు, బాదావత్ వీరన్న, తులసి దాస్, శ్రీరామ్, నాగేశ్వరరావు, చంద్రయ్య, సక్రాం, పి మోహన్, మోహన్, కనకదుర్గ, ప్రమీల, ద్రౌపతి, మానస, కళ్యాణి, భవాని, నీరజ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## దసరా సెలవుల్లో విద్యార్థులు తస్మాత్ జాగ్రత్త

కామేపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :




కామేపల్లి మండలం టేకుల తండా ప్రభు త్వ గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యా యులు సమావేశం నిర్వహించారు.సమా వేశంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు దసరా సెలవులను సంతోషంగా జరుపు కోవాలని కోరారు.ప్రతిరోజు ఒక గంట పా టు విద్యార్థులు చదవడం,రాయడం,బొ మ్మలు గీయడం,రంగులు వేయడం,వం టి కార్యక్రమాలు చేసుకోవాలని అన్నారు.పిల్లలు ఎవరు కూడా పొలాలు,బావులు, చెరువుల వైపు వెళ్ళ వద్దన్నారు.బంధు వుల ఇంటికి,జాతరకు వెళ్ళినప్పుడు తల్లి దండ్రుల వెంటే జాగ్రత్తగా ఉండాలని సూ చించారు.ఈ సమావేశానికి హాజరైన వి ద్యార్థుల తల్లిదండ్రులకు రంగురంగుల పూల బొకేలతో ఘన స్వాగతం పలకడం జరిగినది. సమావేశంలో ప్రధానోపాధ్యా యులు టి.వీరన్న,ఎం.రాజా నాయక్,ఎస్ కిషన్, ఎస్.బుజ్జి,ఎస్.ప్రమీల,అశోక్ రెడ్డి నాయక్,వీరన్న, నరేష్,దివ్య,కౌసల్య,రమా దేవి,లాలి,ఆనంద్,వినోద్ పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయాలు ముట్టడి

... కొణిజర్ల సెప్టెంబర్ 20 ప్రభాత వార్త:



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు పెంచాలని కొణిజర్ల మండలంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీల్లో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేయూత పెన్షన్ దారులతో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున మహా ధర్నాకు ఎమ్మార్పీఎస్ పిలుపునివ్వడం జరిగింది . దానిలో భాగంగా శనివారం చిన్న మునగాల గ్రామంలో పెన్షన్ దారులతో గ్రామపంచాయతీ కార్యాలయన్ని ముట్టడించడం జరిగింది. ఇట్టి కార్యక్రమనికి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బెల్లంకొండ రవి మాదిగ, విహెచ్పిఎస్ కొనిజర్ల మండల అధ్యక్షులుబానోత్ సైదులు పాల్గొనిమాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకు 6000, వృద్ధులకు 4000, చేయూత పెన్షన్ దారులు అందరికి 4000 రూపాయలు పెంచుతామని గత ఎన్నికల్లో హామీ ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన హామీ మేరకు వృద్ధులకు వికలాంగులకు చేయూత పెన్షన్దారులందరికీ పెన్షన్ వెంటనేఅమలు చేయాలని,లేనిచో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తెలంగాణలో ఉండబడే సమస్త పెన్షన్దారులందరినీ కూడగట్టి రాష్ట్ర వ్యాప్తంగా వచ్చేనెల అక్టోబర్లో హైదరాబాద్ కేంద్రంగా సమస్త పెన్షన్దారులతో దిగ్బంధం చేస్తామని హెచ్చరించడం జరిగింది.అనంతరం చిన్నమునగాల గ్రామ సెక్రటరి చిట్టెమ్మ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఇలారపు మురళి మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షులు చాట్ల భాస్కర్ మాదిగ, ఎంఎస్పి అధికార ప్రతినిధి గోరపూడి బ్నిక్ష బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి కొర్ల కంటి రవికుమార్ మాదిగ, బీహెచ్పీఎస్ మండల కార్యదర్శి ముత్యాలరావు,పల్లె పోగు ఉదయ్,చారి, కంసాటి ఎంకన్న రాంబాబు, వెంకటేశ్వర్లు, చిన్నమునగాల మాజీ సర్పంచ్ స్వప్న సురేష్ పలువురు, పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## ఉమా కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

కామేపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కామేపల్లికి చెందిన ఉమా కుటుంబానికి పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం అందజేశారు.తోటి పూర్వ విద్యార్థిని ఉమా ఇటీవలఅనారోగ్యంతో మృతి చెందడంతో ఆమెతో పాటు కలిసి చదువుకున్న పూర్వ విద్యా ర్థులు దాతృత్వం చాటుకున్నారు.దశదిన కార్యక్రమంలో పాల్గొని ఉమా చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించా రు.క్లాస్ మేట్స్ రూ.14 వేలు ఆర్థిక సహా యంగా ఆమె కుమారునికి అందజేశా రు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ఈ సంద ర్భంగా అజ్మీర శివ ధన్యవాదాలు తెలియ జేశారు.ఇలాంటి సహాయ సహకారాలు చేస్తూ మునుముందు 2006 ఎస్ ఎస్ సి బ్యాచ్ అందరికి ఆదర్శంగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అజ్మీర శివ, యన్నమాల రాజు,గంపల రఘు,బట్టి షాహినా,జక్కంపూడి సింధు, మేకల కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

కామేపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :

తెలంగాణ సాంస్కృతి కి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను కామేపల్లి మండ లం టేకుల తండా ప్రభుత్వ గిరిజన సంక్షే మ ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉ త్సాహంగా సంప్రదాయబద్ధంగా నిర్వహిం చారు.పాఠశాల ఆవరణమంతా పూలతో అలకరించబడగా,పేరెంట్స్ ,ఉపాధ్యాయు లు,విద్యార్థినులు, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు,ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజన వర్కర్లు, మహిళలు,గ్రామస్తులు కలిసి సంప్రదాయబద్ధంగా బతుకమ్మల ను తయారుచేసి వాటి చుట్టూ తిరుగు తూ.. బతుకమ్మ పాటలు పాడారు.పాఠ శాల ఆవరణమంతా పండుగ శోభను సంతరించుకుంది.ఈ వేడుకలో తల్లిదం డ్రులు పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఇది విద్యార్థులకు తమ సంస్కృతి సంప్రదాయాలను పెద్దల నుంచి నేర్చుకోవడానికి మంచి అవకాశం కల్పించింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ.వీరన్న,ఉపాధ్యా యులు ఎం.రాజా,సపావట్ కిషన్మాట్లాడుతూ ఈ బతుకమ్మ పండుగ కేవ లం పూల పండుగ మాత్రమే కాదు,ఇది ప్రకృతిని,జీవితాన్ని పూజించే పండుగ. మన సంస్కృతిని,వారసత్వాన్ని భావితరా లకు అందించడం చాలా అవసర మ న్నారు.విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఇలా కలిసి వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఈ వేడుకలు విద్యార్థులలో వారి కుటుంబాల లో సాంస్కృతిక స్ఫూర్తిని, ఐకమత్యాన్ని పెంపొందించాలని పేర్కొన్నారు. ఈ బతుకమ్మ సంబరాలలో ఎస్.బుజ్జి,ఎస్.ప్రమీల,అశోక్ రెడ్డి నాయక్,వీరన్న, నరేష్,దివ్య,కౌసల్య,రమా దేవి,లాలి,ఆనంద్,వినోద్ పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియాను పంపిణీ చేయాలి

### జిల్లా రైతు సంఘం నాయకులు మల్లెంపాటి శ్రీనివాసరావు

కామేపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియాను అందించి ఆదు కోవాలని కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామానికి చెందిన జిల్లా రైతు సంఘం నాయకులు మల్లెంపాటి శ్రీనివాసరావు కోరారు.శనివారం కామేపల్లి లో యూరి యా పంపిణీ కేంద్రాన్ని పరిశీలించారు.రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకు న్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూరైతుల పంటలకు అవసరమైన యూరి యా పంపిణీ చేయాలని అన్నారు.తద్వా రా రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని కోరారు.అరకొరగా పంపిణీ చేయడం వలన రైతులు అవస్థలు పడు తున్నారన్నారు.యూరియా సమస్యను సత్వరమే పరిష్కరించాలని కోరారు.లేని యెడల రాజకీయాలకతీతంగా రైతుల భాగస్వామ్యంతో ఆందోళనలు నిర్వహిస్తా మని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతులు కొరివి మోహన్ రావు,బసవయ్య, ముత్తిబోయిన రామ్మూర్తి తదితరులు పా ల్గొన్నారు.

## సింగరేణి డైరెక్టర్‌ను సన్మానించిన ఆదివాసీ ఉద్యోగులు...



సత్తుపల్లి సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :


మారుమూల గిరిజన గ్రామంలో జన్మించి సింగరేణి సంస్థలోవిధులునిర్వహిస్తూఅంచెలంచెలుగా ఎదిగి సింగరేణి డైరెక్టర్ స్థాయికి ఎదిగి శనివారం తొలిసారిగా సత్తుపల్లి వచ్చినటువంటి ఈ అండ్ ఎం డైరెక్టర్ మోకాళ్ళ తిరుమలరావు ను జేవిఆర్ఓసి ఆదివాసి ఉద్యోగులు స్వాగతం పలికే ఘనంగా సన్మానించారు . ఇల్లందు మండలం కట్టుగూడెం అనేగ్రామంలోజన్మించినటువంటి మోకాళ్ళ తిరుమలరావు 105 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగినటువంటి సింగరేణిలో అంచలంచలుగా ఎదుగుతూ మొట్టమొదటి గిరిజన డైరెక్టర్ గా మొదటిసారిగా సత్తుపల్లి వచ్చిన సందర్భంగా గిరిజన ఉద్యోగులు అయినటువంటి ధారా భీమయ్య, తెల్లం భరత్, వెంకటేశ్వర్లు,ఊకె ప్రవీణ్, శ్రీహరి, ప్రేమ్ కుమార్, సాదరంగా స్వాగతం పలికి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

# సత్తుపల్లికి 11 మంది గ్రామ పాలన అధికారులు

సత్తుపల్లి సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :

రెవెన్యూ వ్యవస్థలో అవినీతక్రమాలకు పాల్పడుతున్నారని గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థని రద్దుచేసి అట్టి వారిని వివిధ శాఖల్లో నియమించడం జరిగింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు, రెవెన్యూలో పనులు సజావుగా జరగటానికి గత ప్రభుత్వం రద్దు చేసిన వీఆర్వోలను ప్రస్తుతం గ్రామ పాలన అధికారులుగా తిరిగి నియమించడం జరిగింది. దీనిలో భాగంగా సత్తుపల్లి మండలానికి14 మంది గ్రామ పాలన అధికారులు కావలసి ఉండగా ప్రస్తుతం 11 మంది జిపిఓ లను జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. కొత్తగా నియామకమైన గ్రామ పాలన అధికారులు ఇటీవల వారికి కేటాయించిన క్లస్టర్లలో బాధ్యతలు స్వీకరించారు. వీఆర్వో పాలన గత ప్రభుత్వం రద్దు చేయడంతో గత ఏడాది పైగా రెవిన్యూ లో సరైన సిబ్బంది లేక రైతులు సకాలంలో పనులు గాక ఇబ్బందులు పడుకుంటూ వచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పాలన అధికారులు నియమించడంతో రెవిన్యూ లో రైతులకు పెండింగ్ సమస్యలు అంటూ ఉండకుండా సకాలంలో పనులు చేసుకోవడానికి ఈ కొత్తగా వచ్చిన సిబ్బంది దోహదపడతారని రైతులు ఆశాభావంతో ఉన్నారు.







క్లస్టర్ల వారీగా చేరిన గ్రామ పాలన అధికారులు.. సత్తుపల్లి మండలంలో 14 రెవిన్యూ క్లస్టర్లు ఉండగా ప్రస్తుతం 11 మందిని జీపీఓలుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఆదేశాలు జారీ చేశారని తాసిల్దారు పున్నం సత్యనారాయణ శనివారం ప్రభాత వార్తకు తెలిపారు. ఈ దిగువ తెలిపిన వారు క్లస్టర్లు వారిగా ఇటీవల విధుల్లో జాయిన్ అయ్యారు. అయ్యగారు పేట క్లస్టర్ గ్రామ పాలన అధికారిగా పద్దం వెంగళరావు, చెరుకుపల్లి గ్రామ పాలన అధికారిగా జరపల శోభారాణి, కాకర్లపల్లి గ్రామ పాలన అధికారిగా కుంజ పాపారావు, కిష్టారం గ్రామ పాలన అధికారిగా షేక్ నాగులు మీరా, కొమ్మేపల్లి గ్రామ పాలన అధికారిగా నేరెళ్ల రాజేశ్వరి, రేజర్ల గ్రామ పాలన అధికారిగా కాక రాణా ప్రతాప్ సింగ్ దొర, రుద్రాక్ష పెల్లి గ్రామ పాలన అధికారిగా పెద్దల నాగవేణి, సత్తుపల్లి గ్రామ పాలన అధికారిగా సంభోజు నాగేశ్వరరావు, సిద్ధారం గ్రామ పాలన అధికారిగా ఇరపా పద్మ, తుంబూరు గ్రామ పాలన అధికారిగా ఎక్కిర్ల లక్ష్మణ, బేతు పెల్లి ఒకటే గ్రామ పాలన అధికారిగా గౌడల్లి వెంకట సత్యనారాయణ, లు పైన తెలిపిన వారికి కేటాయించిన రెవిన్యూ క్లస్టర్లలో విధుల్లో జాయిన్ అయ్యారు. ఇంకా యాతాలకుంట, బేతుపల్లి 2, 3, క్లస్టర్లలో గ్రామ పాలన అధికారులు పోస్టులు ఖాళీగా ఉన్నాయి, ఇక్కడ కూడా త్వరలో నియమించనున్నట్లు తాసిల్దార్ పున్నం సత్యనారాయణ తెలిపారు.

## జెవిఆర్ సిహెచ్‌పినీ సందర్శించిన సింగరేణి డైరెక్టర్..



సత్తుపల్లి సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :

సత్తుపల్లి లోని జేవియర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ ను సింగరేణి డైరెక్టర్ (ఈఎం) మోకాళ్ళ తిరుమలరావు శనివారం సందర్శించారు. అనంతరం ఓసీల్లో ఉత్పత్తి అవుతున్న బొగ్గు రవాణా లో, సమయం ఆదా కావటం,లోడింగ్ ప్రక్రియలో సామర్థం పెరగటం వంటి అంశాలపై ఆయన అధికారులతో చర్చించారు. రాపిడ్ లోడింగ్ సిస్టం డి ఎఫ్ డి ఎస్ సిస్టం, విండో బ్యారియర్ వల్ల బొగ్గు ఉత్పత్తి రవాణాలో మరింత వేగం పెరుగుతుందని డైరెక్టర్ తిరుమలరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్లాంట్ ప్రారంభమైనప్పటినుండి ఎన్నో సవాళ్లను ఎదుర్కొని మేనేజ్మెంట్ కేటాయించిన అన్ని లక్షియాలను అధికిమించి నిరంతరం అద్భుతమైన పనితీరు కనబరుస్తున్నందుకు జేవిఆర్ సిహెచ్‌పి అధికారులు అందర్నీ ప్రత్యేకంగా డైరెక్టర్ తిరుమలరావు అభినందించారు. అనంతరం డైరెక్టర్ తిరుమలరావును అధికారులు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జీఎం సిహెచ్ని శ్రీరామ్ మూర్తి, జేవియర్ ప్రాజెక్టు ఆఫీసర్ ఎన్వీఆర్ ప్రహ్లాద్, ఏరియా ఇంజనీర్ సూర్యనారాయణ రాజు, జెవిఆర్ ఓసి సిహెచ్ పిఓఎస్‌డి జి.సోమశేఖర రావు, జేవిఆర్ఓసి ప్రాజెక్టు ఇంజనీర్ డి శ్రీనివాస్ పలువురు ఉద్యోగులు హాజరయ్యారు.

## ఘనంగా పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఫ్రెషర్స్ డే వేడుకలు



పెనుబల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:

పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ స్టాఫ్ స్టూడెంట్స్ తో కలిపి దయానంద్ ఫ్రెషర్స్ డే వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే ఎంసెట్లో జూనియర్ కళాశాలలో ఉత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థులకు బహుమతులు చేశారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి కు, ప్రిన్సిపాల్ కు దయానంద్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, స్టాఫ్, ఎఎంసి వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు, ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి, చీకటి రామారావు, చిన్నస్వామి, దాము జీవన్ కిరణ్, బుర్ర కోటేశ్వరరావు మాధవ్, పెనువెల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## గర్భిణీలకు బాలింతలకు బలమైన పోషకాహారాన్ని అందించండి

**- పోషణ్ మాసంలో ఎమ్మెల్యే...**

సత్తుపల్లి సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :



అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణీలు బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్నటువంటి బలమైన పోషక పదార్థాలను అందించాలని అంగన్వాడి సిబ్బందికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద సూచించారు. సత్తుపల్లి మండలం కొత్తూరు రైతు వేదికలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన పోషణ మాసం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై పై విధంగా అన్నారు. గర్భిణీలకు బాలింతలకు మంచి పోషక విలువైన ఆహారాన్ని అందించడం వల్ల తల్లి పిల్లలు ఆరోగ్యంవంతంగా ఉంటారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి సూచించారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రానికి వచ్చే జీరో నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ఎలాంటి ఆహారాన్ని అందించాలని విషయం ఎమ్మెల్యే సిబ్బందికి వివరించారు. రక్తహీనతతో బలహీనతగా ఉన్న పిల్లలకు గుర్తించి వారికి ఎలాంటి ఆహారాన్ని అందించాలి అనే విషయాల గురించి సిడిపిఓ మెహరీన్నిషా బేగం, వివరించారు. అనంతరం సామూహిక శ్రీమంతాలు, అక్షరాభ్యాసాలు, అన్నప్రాసాలు, ఎమ్మెల్యే సేచేయించారు. అనంతరం మహిళలందరూ బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో సందడి చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, డాక్టర్ నరసింహారావు, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, సూపర్వైజర్లు గంగాజలం, వసంత రాణి, మహాలక్ష్మి, రమాదేవి , రజిని, సుజాత,కమల, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ ప్రసాదు, ఆఫీస్ స్టాఫ్ వెంకటేశ్వర్లు, ప్రసాదు, అంగన్వాడి టీచర్లు హాజరైన వారిలో ఉన్నారు.



## మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్ష కార్యదర్శులుగా ఊడల కృష్ణ,వజీర్ మియా

కల్లూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:





జిల్లా మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఉపాధ్యక్షులుగా ఊడల కృష్ణ, కార్యదర్శిగా వజీర్ మియా లు ఎన్నికయ్యారు. శనివారం ఖమ్మంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం జిల్లా సభలు ఖమ్మంలో అంబేద్కర్ భవన్ లో జరిగాయి. ఈ మహాసభలో వారిని ఎంపిక చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా చింతపల్లి శ్రీను,కౌన్సిల్ సభ్యులుగా యశోద, అంజలి, ,సీతమ్మలను ఎన్నికయ్యారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని మున్సిపాలిటీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు .నూతన ఎన్నికైన వారికి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, మండల సిపిఐ కార్యదర్శి దామాల దయాకర్ రావు, మండల పరిధిలోని ఏఐటీయూసీ అనుబంధ ప్రజా సంఘాలు వారికి ధన్యవాదములు తెలిపారు.

# రూ.16 లక్షలతో మెగా బ్లాక్ ప్లాంటేషన్ ప్రారంభం

## 4 ఎకరాలలో 6 వేల మొక్కలు నాటే కార్యక్రమం

## ఎంపీడీఓ యం. యర్రయ్య వెల్లడి

<u>నేలకొండపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:</u>

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అప్పల నరసింహపురం గ్రామంలో ఏర్పాటు చేయనున్న మెగా బ్లాక్ ప్లాంటేషన్ ను శనివారం నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య. ప్రారంభించారు. అప్పలనరసింహాపురం గ్రామంలో ప్రభుత్వంకు చెందిన 4 ఎకరాలను



ప్లాంటేషన్ కు కేటాయించారు. ఈ మేరకు ఆ స్థలంలో 6 వేల మొక్కలను నాటే కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ యం. యర్రయ్య మాట్లాడుతూవన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటుతున్నట్లు చెప్పారు. వనాలను పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు చెప్పారు. అందులో భాగంగానే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.16 లక్షలను మంజూరు చేసినట్లు చెప్పారు. నాటిన ప్రతీ మొక్క ను సంరక్షించాలన్నారు. ప్రభుత్వం లక్ష్యంను నెరవేర్చేందుకు ప్రతీ ఒక్కరుప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు చెప్పారు. అందులో భాగంగానే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.16 లక్షలను మంజూరు చేసినట్లు చెప్పారు. నాటిన ప్రతీ మొక్క ను సంరక్షించాలని ఆయన చెప్పారు. ప్రభుత్వం లక్ష్యంను నెరవేర్చేందుకు ప్రతీ ఒక్కరు భాద్యతగా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహశీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, మండల పంచాయతీ అధికారి శివ, స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ ఎనికె జానకిరామయ్య. ఈజీఎస్ ఏపీవో ఆర్.సునీత, ఈసీ శేషగిరిరావు, పంచాయతీ కార్యదర్శి ఇబ్రహీం, టీ.ఏ. గోపి, క్షేత్ర సహాయకుడు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో విద్యుత్ కనెక్షన్ లేని ఇళ్లు లేకుండా చేయడమే లక్ష్యం

## పీయం జూగా పథకం లో నెలాఖారు నాటికి పూర్తి

## జిల్లా విద్యుత్ శాఖ ఎస్.ఈ.శ్రీనివాసచారీ వెల్లడి

<u>నేలకొండపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:</u>

జిల్లాలో విద్యుత్ కనెక్షన్ లేని ఇళ్లు లేకుండా చేయటమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా విద్యుత్ శాఖ ఎస్.ఈ. ఇనుగుర్తి శ్రీనివాసచారీ వెల్లడించారు. తిరుమలాపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం కు జూగా పథకం కింద ఏర్పాటు చేసిన విద్యుత్ కనెక్షన్ ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఎస్.ఈ. ఇనుగుర్తి శ్రీనివాసచారీ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ లు విద్యుత్ కనెక్షన్ లేని వారికి ఈ పథకం వర్తిస్తుందని ఆయన చెప్పారు. సర్వీస్ లేని వారిని గుర్తించి అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. విద్యుత్ లేని ఇళ్లు లేకుండా చేసి జిల్లా ను ఆదర్శంగా నిలిపేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. జన జీవనం కు దూరంగా ఉన్న వారినిగుర్తించి వారికి ఇళ్లకు విద్యుత్ సౌకర్యం కల్పించనున్నట్లు చెప్పారు. అవసరమైన చోట ప్రత్యేక ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేసి విద్యుత్ కనెక్షన్ ను అందించనున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటి వరకు జిల్లాలో 149 కనెక్షన్లు అవసరమని గుర్తించినట్లు చెప్పారు. ఖమ్మం డివిజన్లో 16, ఖమ్మం రూరల్ డివిజన్ లో 12, సత్తుపల్లి డివిజన్ లో 7 గ్రామాలను గుర్తించినట్లు చెప్పారు. విద్యుత్ సర్వీస్ లేని ప్రతీ ఒక్కరి ఇంటికి సర్వీస్ ను అందించే లక్ష్యం తో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. జిల్లాలో ఈ నెలాఖారు నాటికి పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈఈ లు చింతమళ్ల నాగేశ్వరరావు, బద్రుపవార్, ఏడీ లు చక్రవర్తి, కోక్యా నాయక్, నేలకొండపల్లి విద్యుత్ ఏఈ కే.రామారావు, పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ , విహెచ్ పిఎస్ ఆధ్వర్యంలో ధర్నా, ఆందోళ

<u>నేలకొండపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :</u>

పెన్షన్ దారుల పెన్షన్లను పెంపుదల చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ విహెచ్ పిఎస్ ఆధ్వర్యంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు శనివారం నేలకొండపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం ధర్నా ఆందోళన



నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు పెన్షన్లు పెంచుతామని ఇచ్చిన హామీని అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. అనంతరం స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శికి వారు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మాదాసు వెంకన్న మాదిగ, విహెచ్ పిఎస్ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ కట్టెకోల వెంకటేశ్వర్లు గౌడ్, నేలకొండపల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గుండెపోంగు శ్రీకాంత్, చేయూత పెన్షన్ దారులు, వికలాంగులు గుద్దేటి వెంకయ్య, పగిడికత్తుల అంజమ్మ, గుండెపొంగు వెంకన్న, చామలేటి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రగతి' లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

## మండలవ్యాప్తంగా అలరించిన చిన్నారులు

<u>కూసుమంచి, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త) :</u>

మండల కేంద్రంలోని ప్రగతి విద్యాలయంలో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు దసరా సెలవుల నేపథ్యంలో ఒకరోజు ముందుగానే మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, బతుకమ్మ వేడుకలను ఘనంగా



నిర్వహించారు. అశ్వయుజ మాసంలో వచ్చే బతుకమ్మ దసరా పండుగకు తొమ్మిది రోజుల ముందుగా నిర్వహించే పూల పండుగ ఎంగిలిపూల బతుకమ్మ, బొడ్డెమ్మ ఆమె గౌరీ దేవి, బతుకమ్మను, (ఏడు రోజులు జరుపుకునే ఈ బతుకమ్మ పండుగ) శనివారం ముందస్తుగా ఘనంగా ప్రగతి విద్యాలయంతో పాటు వివిధ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి విద్యాలయము కరస్పాండెంట్ కొక్కిరేణి సీతారాములు విద్యార్థులకు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ సంతోషంగా బతుకమ్మను వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి విద్యాలయంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొనగా, ఇంకా మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులకు ముందుగానే బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ దసరా పండుగ సందర్భంగా ఈ సెలవుల్లో విద్యార్థులందరూ ఇంటిదగ్గర జాగ్రత్తగా ఉండి మంచిగా చదువుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.




# ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

<u>నేలకొండపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :</u>

నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో ముందస్తు గా



బతుకమ్మ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల నందు ఉపాధ్యాయులు, మహిళలు, పాఠశాల బాలికలు బతుకమ్మ ను ఎత్తుకుని ఆటా, పాటలతో సందడి చేశారు. బోదులబండ లో జరిగిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనగాని అనిత, గ్రామానికి చెందిన మహిళలు మీసా శ్రీదేవి, వసంత, భాగ్యమ్మ, పద్మ, పాఠశాల ఉపాధ్యాయులుతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

## ప్రధానోపాధ్యాయురాలు సోనియా డేనియల్

<u>కూసుమంచి, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త) :</u>

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని ప్రధానోపాధ్యాయురాలు దార సోనియా డేనియల్ అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని విద్యావికాస్ విద్యానికేతన్ పాఠశాలలో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ పల్లె జీవితాన్ని, ప్రకృతి రమణీయతను ఆవిష్కరించేలా పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని తెలిపారు. ఉపాధ్యాయురాళ్లు అంతా ఒక్కచోట చేరి వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, పూజలు చేశారు. బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలిచారు. విద్యార్థులు సైతం సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. విద్యార్థుల వస్త్రాలంకారణ ఆకట్టుకుంది. అనంతరం బతుకమ్మలను ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో కలిసి స్థానిక గంగాదేవి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం దార చంద్రశేఖర్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ఉషారాణి, ఉష శ్రీ, నాగలక్ష్మి, వెంకట రమణ, రమణ, అశ్విని, సునీత, రాజేశ్వరరావు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# జీళ్లచెరువు పీఎస్ లో ఘనంగా బతుకమ్మ

<u>కూసుమంచి, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త) :</u>

కూసుమంచి మండలంలోని జీళ్లచెరువు ప్రాథమిక పాఠశాలలో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు, మహిళలు, ఉపాధ్యాయులు, అంగన్ వాడీ టీచర్లు, సిబ్బంది కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ వేడుక జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ హరిలాల్ మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని తెలిపారు. వివిధ రకాల పూలతో బతుకమ్మను అలంకరించుకొని భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంబాల ఉమ, కాంగ్రెస్ నాయకులు పెంద్ర అంజయ్య, బెజవాడ శ్రీకాంత్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, నాగశిరోమణి, విజయలక్ష్మి, అంగన్ వాడీ టీచర్లు ఆదిలక్ష్మి, సరిత పాల్గొన్నారు.



# అట్రాసిటీ కేసుల్లో బాధితులకు త్వరితగతిన న్యాయం చెయ్యాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**





**కొత్తగూడెం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 20:** ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ స్పష్టం చేశారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్టతో కలిసి జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ:ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, బాధితులకు చెల్లించాల్సిన పరిహారం తదితర అంశాలను సమీక్షించారు. ఆయన, అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించడం ప్రభుత్వం ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. కమిటీ సభ్యులు ప్రతి కేసును పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, ఎస్సీ సంక్షేమ శాఖ కార్యాలయ సూపరింటెంట్ హనుమంతరావు, కార్యాలయ సిబ్బంది, కమిటీ సభ్యులు సామ్యా నాయక్, లక్ష్మీ బాయి, చాట్ల రవికుమార్, లకావత్ వెంకటేశ్వర్లు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక  మట్టి రవాణా నియంత్రణకు చర్యలు

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- ఇసుక వనరులు, ఇతర గనుల వివరాల సర్వే రిపోర్టులు తయారు చేసి అందించాలి**

**- డిఎస్ఆర్ కమిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, సెప్టెంబర్20 ప్రభాతవార్త :** అక్రమ ఇసుక, మట్టి రవాణా నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, తన క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, సంబంధిత అధికారులతో కలిసి డి.ఎస్.ఆర్. కమిటీ సమావేశం నిర్వహించి సమీక్షించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రతి మండలం వారీగా గ్రామీణ ప్రాంతాల పరిసరాలలో అందుబాటులో ఉన్న ఇసుక వనరులు, ఇతర గనుల వివరాలకు సంబంధించిన సర్వే రిపోర్టులు తయారు చేసి పకడ్బందీగా అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇసుక, మట్టి అక్రమ రవాణా అంశంలో నియంత్రణ సాధించాలని, పత్రికలలో రెగ్యులర్ గా అక్రమ ఇసుక, మట్టి రవాణాపై వార్తలు వస్తున్నాయని, పెద్దగా స్పందన ఉండటం లేదని, దీనిని వెంటనే సవరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇసుక, మట్టి రవాణా కోసం జారీ చేసిన అనుమతులను సమీక్షించుకొని నిబంధనలు అమలు అవుతున్నాయో లేదో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కూడా అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందుతుందని, మనం జారీ చేసిన అనుమతులు మేరకే ఇసుక రవాణా జరిగేలా పర్యవేక్షణ ఉండాలని అన్నారు. జిల్లాలో అక్రమ ఇసుక, మట్టి రవాణా అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు పెంచాలని అన్నారు. అక్రమాల నియంత్రణకు పక్కా ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలం పరిధిలో ఆకస్మిక తనిఖీలు చేసి అధికారులు రిపోర్ట్ అందించాలని కలెక్టర్ ఆదేశించారు. మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎక్కడా అక్రమ రవాణా జరగకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో సి.పి.ఓ. ఏ. శ్రీనివాస్, భూగర్భ, గనుల సహాయ సంచాలకులు ఆర్. సాయినాథ్, టి.జి.ఎం.డి.సి. ప్రాజెక్ట్ ఆఫీసర్ శంకర్, గ్రౌండ్ వాటర్, ఇరిగేషన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల పెండింగ్ భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు**

**- జాతీయ రహదారుల నిర్మాణ పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్‌లతో సమీక్షించిన సీఎస్**



**ఖమ్మం బ్యూరో సెప్టెంబర్20, ప్రభాతవార్త :** జాతీయ రహదారుల నిర్మాణాలు అయ్యేలా  పెండింగ్ భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి సిఎస్, జాతీయ రహదారుల నిర్మాణ పురోగతిపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.   ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ విజయవాడ ఎన్.హెచ్ 65 ఆరు లైన్ల రోడ్డు పనులు, హైదరాబాద్ నుంచి అమరావతి, మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్, హైదరాబాద్  డిండి ఎన్ హెచ్ 765 నాలుగు లైన్ల రోడ్డు, ఎన్.హెచ్ 163 మన్నెగూడ సెక్షన్ 4 లైన్ల రోడ్డు, హైదరాబాద్ మంచిర్యాల కారిడార్ 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడర్ పనులపై సీఎస్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సి.ఎస్. కే.రామకృష్ణా రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన పలు జాతీయ రహదారుల నిర్మాణ పనులు భూ సేకరణ ఆలస్యం కావడం వల్ల పురోగతి ఆశించిన స్థాయిలో ఉండటం లేదని, దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. నాగపూర్ విజయవాడ ప్రాంతాలను కలుపుతూ వేసే ఎన్.హెచ్.163జి  4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే మన రాష్ట్రంలో 278 కి.మీ. వేయాల్సి ఉంటుందని, దీనికి అవసరమైన 1382 హెక్టార్ల భూ సేకరణకు ఇప్పటి వరకు 1184 హెక్టార్ల భూ బదలాయింపు పూర్తి చేశామని అన్నారు. కోర్టు కేసులలో సకాలంలో ప్రభుత్వం తరపున వాదనలు వినిపించి స్టే  తొలగిపోయేలా చూడాలని అన్నారు. భూ సేకరణ సంబంధించి పెండింగ్ ఉన్న ఆర్బిట్రేషన్ అవార్డు కేసులు పరిశీలించి త్వరగా డిస్పోజ్ చేయాలని అన్నారు. భూ సేకరణ అంశంలో రైతులను ఒప్పించేందుకు స్థానిక మంత్రివర్యులు, ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకోవాలని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ చేసేందుకు నిధులు అందుబాటులో ఉన్నాయని, పెండింగ్ భూసేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి జాతీయ రహదారుల నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చూడాలని సీఎస్ ఆదేశించారు. భూసేకరణ అంశంలో ఉండే చిన్న, చిన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి పనులు త్వరగా జరిగేలా చూడాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..  ఎన్.హెచ్ 163జి పరిధిలో ఖమ్మం జిల్లాలో కోర్టు స్టే ముగిసినందున 12  కిలో మీటర్ల మేర రోడ్డు వేసేందుకు 42 హెక్టార్ల భూసేకరణ వేగవంతంగా పూర్తి చేసి, అక్టోబర్ చివరి నాటికి ఎన్.హెచ్.ఏ. కు భూ బదలాయింపు చేస్తామని అన్నారు.  కొదుమూరులో పెండింగ్ ఉన్న 7.39 హెక్టార్ల భూ బదలాయింపు రాబోయే 10 రోజులలో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో నేషనల్ హైవే పి.డి. లు రామాంజనేయ రెడ్డి, దివ్య, ఈఈ యుగేందర్, భూగర్భ, గనుల సహాయ సంచాలకులు ఆర్.సాయినాథ్, కలెక్టరేట్ భూ సేకరణ విభాగం సెక్షన్ అధికారులు, ఇంజనీరింగ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ తీసుకోవడం సంతోషదాయకం

**- ఐటీడిఏ పీవో బి. రాహుల్**

**భద్రాచలం ప్రభాతవార్త :**



బాలికలకు చదువుతోపాటు తనకు తాను రక్షించుకోనీ తన తోటి వారికి ఎటువంటి ఆపదలు వచ్చినా ధైర్యంతో మొక్కవోని దీక్షతో ఎదిరించి సమాజంలో సుఖంగా జీవించడానికి మార్షల్ ఆర్ట్స్ మరియు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణలు నేర్చుకోవడం బాలికలకు భవిష్యత్తులో మరియు కష్టకాలంలో ఎంతో ఉపయోగపడతాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.  శనివారం భద్రాచలం పట్టణంలోని డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పిఓను కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది ఘనంగా స్వాగతం అనంతరం బాలికల ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమంలో శిక్షణ తీసుకున్న బాల బాలికలకు ప్రశంసా పత్రాలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల బాలికల ఆత్మ రక్షణకు మహిళా సాధికారత ఆధ్వర్యంలో కరాటే మరియు మార్షల్ ఆర్ట్స్ సెల్ఫ్ డిఫెన్స్ వంటి శిక్షణలు అందించి సమాజంలో వారు కష్టకాలంలో ధైర్యంగా ముందడుగు వేయడానికి ఇటువంటి శిక్షణలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. 15 రోజులపాటు శిక్షణ తీసుకున్న బాల బాలికలు ప్రతిరోజు వాటికి సంబంధించిన మెళుకువలు సాధన చేస్తూ ఉండాలని, కష్ట సమయంలో మాత్రమే మీరు నేర్చుకున్న మార్షల్ ఆర్ట్స్ విద్యకు పని కల్పించాలని అన్నారు. నేటి సమాజంలో బాల బాలికలు సుఖంగా జీవించాలంటే ఆత్మరక్షణకు ఇటువంటి విద్యలు నేర్చుకోవడం అత్యవసరమని, ఇది వారికి ధైర్యం ఆత్మవిశ్వాసం మనసులో నిండుకొని ముందడుగు వేయడానికి శక్తిని ఇస్తుందని అన్నారు. ఇటువంటి విద్యలు విపత్కర పరిస్థితిలో మాత్రమే ఇటువంటి విద్యలకు పని చెప్పాలని, ఎప్పుడు పడితే అప్పుడు ఎవరు మీద పడితే వారి మీద ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించకూడదని బాలికలకు సూచించారు.  అనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో చదువుతున్న బాలికల కోసం ఆత్మ రక్షణ శిక్షణ మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ఆగస్టు 29 నుండి సెప్టెంబర్ 16 వరకు 15 రోజులపాటు కరాటే మరియు మార్షల్ ఆర్ట్స్ సెల్ఫ్ డిఫెన్స్ ఎక్స్పెర్ట్ షేక్ హర్షద్ ఆధ్వర్యంలో శిక్షణ అందించడం జరిగిందని, బాలికలు ఎంతో శ్రద్ధతో శిక్షణలో పాల్గొని తమరక్షణకు కావలసిన నైపుణ్యాలు నేర్చుకొని మహిళల భద్రతపై అవగాహన పెంచుకున్నారని అన్నారు.  ఈ కార్యక్రమంలో రఘు సుమా ప్రోగ్రాం ఆఫీసర్, వైస్ ప్రిన్సిపాల్ హవేల, అకడమీక్ కోఆర్డినేటర్ హిమజ, మహిళా సిబ్బంది కపిల భారతి, సమీరా, శ్రీలత, పర్యవేక్షకురాలు రేవతి, పూర్ణిమ, కల్పన, శరణ్య, పావని, భవాని మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పాపకొల్లు హైస్కూల్లో స్వచ్ఛ భారత్, స్వచ్ఛహీ సేవా కార్యక్రమం

**జూలూరుపాడు ప్రభాతవార్త సెప్టెంబర్ 20 :** మండల పరిధిలోని పాపకొల్లు జిల్లా పరిషత్ హైస్కూల్లో శనివారం స్వచ్ఛభారత్, స్వచ్ఛహీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి, మండల విద్యాధికారి జుంకీలాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీరా సాహెబ్, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన, క్విజ్, పోటీలు నిర్వహించి ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

